News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్

తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :129 | ఖమ్మం | మంగళవారం, జూన్ 24, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# 9 రోజుల్లోపే రైతు భరోసా

- ఇప్పటివరకు 67 లక్షల మందికి రూ.8,284 కోట్ల విడుదల
- మిగిలినవారికి నేడు జమ
- హైదరాబాద్‌లో నేడు విజయోత్సవ సభ
- రాష్ట్రవ్యాప్తంగా రైతు పండగ

వానాకాలం సీజన్‌లో పంటలకు పెట్టుబడి సాయం పంపిణీ 9 రోజుల్లోపే పూర్తి కానుంది. రైతు భరోసా పథకం కింద 15 ఎకరాల వరకు ప్రభుత్వం సోమవారం రూ.513.13 కోట్ల నిధులు విడుదల చేసింది. దీంతో ఏడు రోజుల్లో 67.01 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.8,284.66 కోట్లు జమ అయ్యాయి.సాగులో ఉన్న మిగతా భూములకూ మంగళవారం నిధులు జమ చేయనుంది. ఈ నెల 16న ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుభరోసా సాయం విడుదలను ప్రారంభించారు. మొదటి రోజు రెండెకరాల వరకు, రెండో రోజు మూడెకరాల వరకు, మూడో రోజు నాలుగెకరాల వరకు, నాలుగో రోజు ఐదెకరాల వరకు, ఐదో రోజు 6-7 ఎకరాల వరకు, ఆరో రోజు(శనివారం) 8-9 ఎకరాల వరకు, సోమవారం ఏడో రోజు 10-15 ఎకరాల వరకు నిధులను విడుదల చేశారు. తొలి రోజు రూ.2,349.83 కోట్లు ఇవ్వగా.. రెండో రోజు రూ.3,901.73 కోట్లకు, మూడో రోజు రూ.5,215.26 కోట్లకు, నాలుగో రోజు రూ.6,404.70 కోట్లకు, ఐదో రోజు రూ.7,310.59 కోట్లకు, ఆరో రోజు రూ.7,770.83 కోట్లకు, ఏడో రోజు రూ.8,284.66 కోట్లకు చేరుకున్నాయి.

**విజయోత్సవ సభ.. రైతు పండగ**

రైతుభరోసా నిధుల విడుదల పూర్తవుతున్న సందర్భంగా మంగళవారం సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద రైతు విజయోత్సవ సభ నిర్వహించనున్నారు. సాయంత్రం ఆరు గంటలకు రైతులను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తారు.

వివరాలు 2లో..

## పార్టీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలను బహిష్కరించిన అఖిలేశ్ యాదవ్

- పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారనే ఆరోపణలు
- జీజేపీతో సంబంధాలు ఉన్నాయంటూ వేటు
- రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసిన ముగ్గురు ఎమ్మెల్యేలు

వివరాలు 2లో..



## ఇజ్రాయెల్ దాడుల్లో మృతుల సంఖ్య 500కు చేరింది

- ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్ లో భారీగా మరణాలు
- మృతుల సంఖ్య రెట్టింపు ఉండవచ్చంటున్న మానవ హక్కుల సంస్థలు
- అంతర్జాతీయ మీడియా సంస్థలపై ఇరాన్ ఆంక్షలు



వివరాలు 2లో..

## బనకచర్లపై ఎందాకైనా కొట్లాడతాం

- తెలంగాణ వాటా జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకోం
- ఈ నెల 30లోగా కాళేశ్వరం కమిషన్‌కు పూర్తి ఆధారాలు
- నవంబరు 9లోగా అన్ని కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలు
- చౌటుప్పల్-సంగారెడ్డి వరకు ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం ఎలైన్‌మెంట్‌కు ఆమోదం
- ప్రభుత్వ సలహాదారుగా డాక్టర్ నోరి దత్తాత్రేయుడు
- రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు



ఏపీ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ఎంతవరకైనా పోరాడాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. గోదావరిలో తెలంగాణ వాటా జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకునేది లేదని స్పష్టం చేసింది. గోదావరి-బనకచర్లపై ఇప్పటివరకు జరిగిన పరిణామాలు, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించి జులై మొదటి వారంలో సీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసి.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం సుమారు 5 గంటలకు పైగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి విలేకరులకు వెల్లడించారు.
భారాస హయాంలోనే బనకచర్లకు పునాది

వివరాలు 2లో..

## చంపేస్తామంటూ ఎంపీ రఘునందన్ రావుకు బెదిరింపు కాల్!



- మావోయిస్టులమంటూ ఆగంతుకుడి బెదిరింపు
- మధ్యప్రదేశ్ నుంచి కాల్ చేస్తున్నట్లు తెలిపిన వ్యక్తి
- దమ్మాయిగూడలో కార్యక్రమంలో ఉండగా ఫోన్
- డీజీపీ, ఎస్పీలకు రఘునందన్ రావు ఫిర్యాదు

మెదక్ పార్లమెంట్ సభ్యుడు, బీజేపీ నేత రఘునందన్ రావుకు సోమవారం బెదిరింపు కాల్ రావడం సంచలనం కలిగించింది. మావోయిస్టుల పేరుతో ఒక గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి, ఆయన్ను అదే రోజు సాయంత్రంలోగా హతమారుస్తామని హెచ్చరించాడు. ఈ ఘటనపై రఘునందన్ రావు రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ (డీజీపీ), మెదక్ ఎస్పీతో సహా ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.రఘునందన్ రావు సోమవారం మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలోని ఒక పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొన్నారు.

వివరాలు 2లో..

## వాళ్లు 5 ఏళ్లలో సాధించలేనిది మేం ఏడాదిలో సాధించాం!

- కూటమి పాలనకు ఏడాది పూర్తి
- అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం
- హాజరైన కూటమి పెద్దలు
- ఏపీలో గెలిచింది కూటమి కాదు... ప్రజలు అంటూ లోకేశ్ స్పీచ్

వివరాలు 2లో..





## చంద్రబాబు రాజకీయాలను దిగజార్చారు

- సింగయ్య మృతి వ్యవహారంపై తొలిసారిగా స్పందించిన జగన్
- నా పర్యటనకు ఆంక్షలెందుకు? అంటూ నిలదీత
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లింపుకే కుట్రలు అంటూ ఆరోపణ
- మరణించిన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచామని వెల్లడి
- మీ పర్యటనల్లో మరణిస్తే మీరేం చేశారు? అంటూ చంద్రబాబుకు సూటి ప్రశ్న

వివరాలు 2లో..

## ఖతార్, ఇరాక్‌లను తాకిన యుద్ధ జ్వాలలు

- ఆ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణుల వర్షం
- పేలుళ్లతో దద్దరిల్లిన దోహా గగనతలం
- క్షిపణుల్ని మధ్యలోనే అడ్డుకున్నాం.. ప్రాణనష్టం లేదన్న ఖతార్
- గగనతలాలను మూసివేసిన ఖతార్, బహ్రెయిన్, కువైట్
- వందల సంఖ్యలో విమానాలు నిలిచిపోయే పరిస్థితి!
- భారతీయులు సహా వేలమంది ఎక్కడికక్కడే చిక్కుకుపోయే ప్రమాదం
- గల్ఫ్ దేశాల్లోని ప్రవాసుల్లో భయాందోళనలు
- పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న డొనాల్డ్ ట్రంప్



పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు మరిన్ని ప్రాంతాలకు విస్తరించాయి. తమ అణుస్థావరాలపై దాడిచేసిన అమెరికాపై ఇరాన్ ప్రతీకార చర్యలకు దిగింది. ఖతార్, ఇరాక్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై బాలిస్టిక్ క్షిపణులతో సోమవారం దాడి చేసింది. దోహా శివార్లలోని అల్ ఉదీద్ వైమానిక స్థావరంపైకి టెహ్రాన్ క్షిపణులు ప్రయోగించింది. ఈ దాడుల్లో ప్రాణనష్టం జరగలేదని, ఇరాన్ క్షిపణుల్ని అడ్డుకున్నామని ఖతార్ ప్రకటించింది. ఇరాక్‌లో దాడి నష్టం వివరాలు తెలియరాలేదు. ఇరాన్ దాడి విషయాన్ని అమెరికా కూడా ధ్రువీకరించింది. ఒక్క ఖతార్ స్థావరంపై మాత్రమే దాడి జరిగింది తప్ప, మిగతా ఎక్కడా జరగలేదని తెలిపింది. తాజా దాడితో పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఈ నెల 13 నుంచి కొనసాగుతున్న యుద్ధం అనూహ్య మలుపు తీసుకుంది. గల్ఫ్ అంతటా యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ముఖ్యంగా ఈ మార్గం గుండా ప్రయాణించే విమానాలకు తీవ్ర అంతరాయం ఏర్పడనుంది.
తమ అణుకేంద్రాలపై అమెరికా ఎన్ని బాంబులు వేసిందో, అన్నే క్షిపణులతో తాము దాడి చేసినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) తెలిపింది. తమ దేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వం, జాతీయ భద్రతపై జరిగిన ఏ దాడికైనా ఇరాన్ సమాధానం చెప్పకుండా ఉండబోదని పేర్కొంది. ఇరాన్‌లోని నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డో అణుకేంద్రాలపై బీ2 బాంబర్లతో అమెరికా ఆదివారం విరుచుకుపడిన సంగతి తెలిసిందే. దీంతో అప్పటినుంచి ప్రతీకార దాడులకు పాల్పడతామని, పశ్చిమాసియాలో

వివరాలు 2లో..

## తెలంగాణ పంచాయతీ ఎన్నికలపై హైకోర్టులో వాదనలు పూర్తి.. తీర్పు రిజర్వ్


- తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికలపై హైకోర్టులో వాదనలు పూర్తి
- ఎన్నికల నిర్వహణకు 30 రోజుల గడువు కావాలని ప్రభుత్వం విజ్ఞప్తి
- తయారీకి 60 రోజులు సమయం కోరిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం
- తీర్పు రిజర్వు

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ అంశంపై రాష్ట్ర హైకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మరియు పిటిషనర్ల తరఫున వాదనలు సోమవారం ముగిశాయి. ఇరు పక్షాల వాదనలను విన్న ఉన్నత న్యాయస్థానం, తన తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో, పంచాయతీ ఎన్నికల

వివరాలు 2లో..



## జగన్ ను జైలుకు పంపాలని కుట్ర పన్నుతున్నారు... అది ఫేక్ వీడియో



- సత్తెనపల్లి ప్రమాదంలో సింగయ్య మృతి, జగన్‌పై కేసు నమోదు
- జగన్‌ను ఏ2గా చేర్చిన పోలీసులు
- కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్న రోజా

వివరాలు 2లో..

# 9 రోజుల్లోపే రైతు భరోసా

- మొదటి పేజీ తరువాయి

ఉప ముఖ్యమంత్రి భట్టి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఇతర మంత్రులు, కొందరు రైతు భరోసా లబ్ధిదారులు పాల్గొననున్నారు. దీంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో, మండలాల్లో, గ్రామాల్లో రైతు పండగ నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనాలని సూచించింది.

# బనకచర్లపై ఎందాకైనా కొట్లాడతాం

- మొదటి పేజీ తరువాయి

"గోదావరి బేసిన్ జలాల్లో 400 టీఎంసీలను కృష్ణాలోకి మళ్లించడాన్ని 2016లోనే ఎపెక్స్ కమిటీలో గత భారాస ప్రభుత్వం అంగీకరించింది. ఆ బనకచర్ల బంకను మా ప్రభుత్వంపై రుద్దేందుకు భారాస చేస్తున్న గోబెల్స్ ప్రచారంపై సమావేశంలో వివరంగా చర్చించాం. గోదావరిలోని తెలంగాణ వాటా జలాల్లో ఒక్క చుక్క కూడా పోకుండా.. చట్టపరంగా, న్యాయపరంగా ఎంత దూరమైనా పట్టుదలగా పోరాడాలని తీర్మానించాం. గత భారాస పాలనలోనే బనకచర్లకు పునాది పడింది. దాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం మసిపూసి మారేడుకాయ చేయడానికి.. ఆనాటి సీఎం, ఆనాటి మంత్రులు తహతహలాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలని ఇప్పటికే కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని సీఎం, నీటిపారుదల మంత్రి స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి గత భారాస ప్రభుత్వంలో అప్పటి మంత్రివర్గ సమావేశాల అంశాలన్నీ పూర్తి ఆధారాలతో ఈ నెల 30లోగా విచారణ కమిషన్‌కు అందజేస్తాం. ఆనాటి మంత్రివర్గ ఉప సంఘం ఏ అంశంపై చర్చించింది? ఏం నివేదిక ఇచ్చింది? దాన్ని ఆనాటి మంత్రివర్గం ఆమోదిస్తే.. ఆ పనులు చేశారా? లేదా? అనే పూర్తి వివరాలను కమిషన్‌కు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో సీనియర్ అధికారులకు ఈ బాధ్యతను అప్పగించాం.

**ఒలింపిక్స్‌కు సన్నద్ధం చేసేలా..**

2036 ఒలింపిక్స్‌కు సన్నద్ధం చేసేందుకు రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేలా, క్రీడా ప్రమాణాలను పెంపొందించేలా రూపొందించిన తెలంగాణ స్పోర్ట్స్ పాలసీని క్యాబినెట్ ఆమోదించింది. ఇందులో భాగంగా తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు ఆఫ్ గవర్నెన్స్‌ను, తెలంగాణ క్రీడా అభివృద్ధి నిధిని ఏర్పాటు చేస్తారు. జిల్లాల్లో క్రీడల అభివృద్ధికి ఏటా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉండే క్రూషియల్ బ్యాలెన్స్ ఫండ్‌లో పది శాతం కేటాయిస్తారు. స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్లకు అర్హత జాబితాలో సీఎం కప్ రాష్ట్రస్థాయి విజేతలకు అవకాశం కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

**71 లక్షల మంది రైతన్నలకు భరోసా**

ఈ ఏడాది వానాకాలం పంటలకు పెట్టుబడి సాయంగా రైతు భరోసాను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా రికార్డు వేగంతో అందించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతునేస్తం కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసింది. 1.49 కోట్ల ఎకరాలకు ఈ సాయాన్ని పంపిణీ చేసింది. ఇంత తక్కువ వ్యవధిలో దాదాపు 71 లక్షల మంది రైతులకు భరోసా సాయం అందించిన ఘనత మా ప్రభుత్వానిదే. ఈ శుభ సందర్భాన్ని రైతుల సమక్షంలోనే ఉత్సవంగా జరుపుకోవాలని క్యాబినెట్ నిర్ణయించింది. మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద 2 వేల మంది రైతులతో 'రైతు నేస్తం' కార్యక్రమం నిర్వహించనున్నాం. అన్ని జిల్లాల్లో రైతు వేదికలతో పాటు మండల కేంద్రాల్లో పెద్దఎత్తున ర్యాలీలు, సంబరాలు నిర్వహించాలని క్యాబినెట్ పిలుపునిచ్చింది. ఈ సంబరాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని నిర్ణయం తీసుకుంది.

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ డాక్యుమెంట్ రూపొందించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహ అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించాలని నిర్ణయించాం. దీని రూపకల్పన, ప్రణాళికల తయారీకి వివిధ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖులు, నిపుణులతో సలహా కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. 2035 నాటికి రాష్ట్రం ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా వృద్ధి సాధించాలనేది లక్ష్యం. కేంద్రం ప్రకటించిన వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాల వృద్ధితో పాటు మహిళలు, రైతులు, యువకుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది" అని మంత్రులు వివరించారు.

**ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం**

"తెలంగాణ తల్లి విగ్రహాన్ని గత భారాస పాలనలో మర్చిపోతే మా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అన్ని జిల్లాల కలెక్టరేట్లలో నవంబరు 9లోగా తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.

హైదరాబాద్ చుట్టూ నిర్మించబోయే ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం ఎలైన్‌మెంట్ ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది. ఆర్ అండ్ బీ విభాగం తయారు చేసిన మూడు ప్రతిపాదనలను పరిశీలించి... చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కి.మీ. పొడవు ఎలైన్‌మెంట్‌కు తుది ఆమోదం తెలిపింది.

పరిపాలన సంస్కరణల్లో భాగంగా ఇకపై ప్రతి మూడు నెలలకోసారి క్యాబినెట్ సమావేశాన్ని స్టేటస్ రిపోర్ట్ మీటింగ్‌గా నిర్వహించాలని నిర్ణయించాం. ఆ మూడు నెలల్లో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలుపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌పై ఈ ప్రత్యేక భేటీలో చర్చిస్తారు. దీనికి మంత్రివర్గంతో పాటు అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు హాజరవుతారు.

సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇస్నాపూర్ మున్సిపాలిటీని అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీల్లో కమిషనర్లతో పాటు వివిధ విభాగాల్లో 316 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది.

తెలంగాణ ప్రభుత్వ సలహాదారులుగా ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడిని నియమించాం. క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సలహాలు తీసుకుంటాం. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి స్థాయి పెంచి సిబ్బందిని నియమించాలని నిర్ణయించాం.

ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్న ఉమ్మడి ఆస్తులపై రెండు రాష్ట్రాల అధికారుల కమిటీలు చర్చించాలని తీర్మానించాం.

మహబూబ్‌నగర్‌లో ట్రిపుల్ ఐటీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. హుస్నాబాద్‌లో శాతవాహన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈసీఈ, కంప్యూటర్ సైన్స్, ఏఐ తదితర కోర్సుల్లో 240 మంది విద్యార్థులతో క్యాంపస్ ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తాం. శాతవాహన యూనివర్సిటీలో లా కాలేజీ ఏర్పాటు చేస్తాం" అని మంత్రులు తెలిపారు.

ఇటీవలే కొత్తగా మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి ఈ క్యాబినెట్ భేటీకి హాజరయ్యారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

# ఖతార్, ఇరాక్‌లను తాకిన యుద్ధ జ్వాలలు

- మొదటి పేజీ తరువాయి

అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరిస్తూనే ఉంది.

**ఖతార్‌కు ముందే చెప్పి...**

దాడుల విషయాన్ని ఖతార్‌కు ఇరాన్ ముందే తెలిపిందని 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక పేర్కొంది. అమెరికా వైమానిక స్థావరంపై దాడులను ఖతార్ తీవ్రంగా ఖండించింది. ఇది తమ దేశ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించడం కిందకే వస్తుందని, అంతర్జాతీయ చట్టాలకు, ఐక్యరాజ్యసమితి ఒప్పందాలకు విరుద్ధమని పేర్కొంది. ఇరాన్ క్షిపణులను ఖతార్ గగనతల రక్షణ వ్యవస్థలు మార్గమధ్యలోనే అడ్డుకున్నాయని, వాటిని సమర్థంగా తిప్పికొట్టాయని ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మాజెద్ అల్ అన్సారీ తెలిపారు. ఎవరూ మరణించలేదని, గాయపడలేదని వివరించారు. ఈ దాడులకు స్పందించే హక్కు ఖతార్‌కు ఉందని అన్నారు.

**అమెరికా అప్రమత్తం**

సైనిక స్థావరాలపై దాడుల విషయం తెలియగానే అమెరికా అప్రమత్తమైంది. జాతీయ భద్రతా మండలి సమావేశమైంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆ దేశ రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. పశ్చిమాసియాలోని తమ సైనిక స్థావరాలన్నింటి వద్దా అమెరికా అత్యంత అప్రమత్తతను పాటిస్తోంది.

ఇజ్రాయెల్, ఇరాన్‌లు సోమవారం పరస్పరం భీకర స్థాయిలో దాడులు చేసుకున్నాయి. ఇజ్రాయెల్ నగరాలపై సోమవారం ఇరాన్ భారీస్థాయిలో విరుచుకుపడింది. హైఫా, అషడోద్, టెల్ అవీవ్ నగరాలపై క్షిపణుల వర్షం కురిపించింది. విద్యుత్కేంద్రాలు, ఇతర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ ఈ దాడులకు పాల్పడింది. ఇజ్రాయెల్ కూడా దూకుడు పెంచింది. ఇరాన్ వ్యాప్తంగా 50 యుద్ధ విమానాలతో విధ్వంసం సృష్టించింది. ముఖ్యంగా టెహ్రాన్‌లో ఎవిన్ కారాగారంపై బాంబులు కురిపించింది. ఆ జైలులో ఎక్కువగా రాజకీయఖైదీలను ఇరాన్ నిర్బంధిస్తుంది. ఫోర్డో అణుకేంద్రంపైనా ఇజ్రాయెల్ దాడి చేసింది. అమెరికా బీ2 బాంబర్లు ఈ కేంద్రంపై ఆదివారం బంకర్ బస్టర్ బాంబులతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఫోర్డో అణుకేంద్రానికి దారి తీసే రహదారులను తాము ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) పేర్కొంది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)కు చెందిన బసీజ్ దళాల కేంద్ర కార్యాలయంపైనా ఐడీఎఫ్ దాడులు నిర్వహించింది. ఐడీఎఫ్ యుద్ధ విమానాలు ఇరాన్‌లోని పశ్చిమ, తూర్పు, మధ్య ప్రాంతాల్లోని 6 వైమానిక స్థావరాలపై భీకర దాడులు చేశాయి. ఈ దాడుల్లో ఒక రీఫ్యూయెలింగ్ విమానం, ఎఫ్-14, ఎఫ్-5, ఏహెచ్-1 రకం 15 యుద్ధ విమానాలు, పలు హెలికాప్టర్లు ధ్వంసమయ్యాయి. నతాంజ్, ఫోర్డో, ఇస్ఫహాన్ అణుకేంద్రాలపై ఆదివారం అమెరికా బీ2 బాంబర్లు చేసిన దాడులపై అంతర్జాతీయ అణుశక్తి ఇంధన సంస్థ (ఐఏఈఏ) స్పందించింది. ఈ కేంద్రాలకు భారీ నష్టం కలిగి ఉండొచ్చన్న అనుమానాలను వ్యక్తంచేసింది.

నాయకత్వ మార్పిడిపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు అణ్వాయుధాలు తయారు చేయకుండా ఇరాన్‌ను నిరోధించడమే తమ లక్ష్యమని చెబుతూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలిసారి టెహ్రాన్‌లో నాయకత్వ మార్పిడిపై వ్యాఖ్యలు చేశారు. "పాలన మార్పు అనే పదాన్ని బహిరంగంగా వాడటం రాజకీయంగా సరైంది కాదేమో. ప్రస్తుత పాలకులు ఇరాన్‌ను గొప్పగా చేయకపోతే, అక్కడ ప్రభుత్వ మార్పు ఎందుకు జరగకూడదు" అని ప్రశ్నించారు. ట్రంప్ వ్యాఖ్యలపై శ్వేతసౌధం వివరణ ఇచ్చింది. ఇరాన్‌లో నాయకత్వ మార్పిడిని అమెరికా కోరుకోవడం లేదని తెలిపింది.

**లక్ష్యానికి చేరువయ్యాం: నెతన్యాహు**

తాము చేపట్టిన దాడుల్లో లక్ష్యానికి చేరువయ్యామని, ఇరాన్‌తో సుదీర్ఘ యుద్ధం ఉండబోదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. "మా అస్తిత్వానికి పొంచిఉన్న రెండు ముప్పులను తొలగించాలనుకున్నాం. ఒకటి- అణ్వాయుధాలు.. రెండు- బాలిస్టిక్ క్షిపణులు. ఈ లక్ష్యాలను సాధించే దిశగా మేం ఒక్కో అడుగువేస్తూ ముందుకు సాగుతున్నాం. అవసరానికి మించి మా చర్యల్ని కొనసాగించబోం. మా లక్ష్యాన్ని చేరుకుంటే ఆపరేషన్ పూర్తయినట్లే. అప్పుడు యుద్ధం కూడా ఆగుతుంది." అని వెల్లడించారు.

# చంద్రబాబు రాజకీయాలను దిగజార్చారు

పల్నాడు జిల్లా పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతి తీవ్ర వివాదాస్పదం అయిన నేపథ్యంలో వైసీపీ అధినేత జగన్ సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు తన తీరుతో రాజకీయాలను మరింత దిగజార్చారని ఆరోపిస్తూ, పలు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తన పర్యటనలపై ఆంక్షలు ఎందుకు విధిస్తున్నారని, కార్యకర్తలు తనను కలవకుండా ఎందుకు కట్టడి చేస్తున్నారని జగన్ ప్రశ్నించారు. "గతంలో మీరు గానీ, మీ మిత్రుడు పవన్ కల్యాణ్ గానీ పర్యటనలు చేసినప్పుడు మేమెప్పుడైనా ఇలాంటి ఆంక్షలు విధించామా?" అని నిలదీశారు. ప్రతిపక్ష నాయకుడిగా పార్టీ కార్యకర్తల ఇళ్లకు వెళ్లడం, రైతులు, ప్రజలకు సంఘీభావం తెలపడం తప్పా అని ప్రశ్నించారు. జడ్ ప్లస్ కేటగిరీ భద్రత అనేది మాజీ ముఖ్యమంత్రులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని తమకు నచ్చినప్పుడు ఉపసంహరించుకునే అధికారం ఏ ప్రభుత్వానికీ ఉండదని జగన్ స్పష్టం చేశారు. "మీకు మూడ్ వచ్చినప్పుడు భద్రత ఇస్తాం, లేనప్పుడు ఉపసంహరించుకుంటాం అనడానికి ఇది మీ ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉండదు. ఇది నాకైనా, మీకైనా వర్తించే ప్రోటోకాల్" అని స్పష్టం చేశారు. జడ్ ప్లస్ భద్రత కలిగిన మాజీ ముఖ్యమంత్రి పర్యటన గురించి ముందుగానే సమాచారం ఇచ్చిన తర్వాత, అందుకు తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుందని గుర్తుచేశారు. తన పర్యటన సందర్భంగా రూట్ మ్యాప్ ఇచ్చినప్పటికీ, పైలట్ వాహనాలు, రోప్ పార్టీలు వంటి భద్రతా ఏర్పాట్లు ఎందుకు కొరవడ్డాయని జగన్ ప్రశ్నించారు. "జనం ఎక్కువగా ఉన్నప్పుడు, జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రి వాహనం చుట్టూ రోప్ పార్టీ ఉండాల్సిన అవసరం లేదా? ఒకవేళ భద్రత కల్పించి ఉంటే, వాహనం కింద మనుషులు ఎలా పడగలుగుతారు? మీరు భద్రత కల్పించలేదన్నది నిజమా, లేక వాహనం కింద ఎవరూ పడలేదన్నది నిజమా?" అని ఆయన నిలదీశారు. జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రికి బుల్లెట్ ప్రూఫ్ వాహనం, ప్రభుత్వ డ్రైవర్‌ను కేటాయించడం కూడా ప్రోటోకాల్‌లో భాగమేనని జగన్ తెలిపారు. "మీరు సరైన బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఇవ్వకపోతే, ప్రభుత్వ అనుమతితో నా సొంత డబ్బుతో వాహనం కొనుక్కున్నాను. డ్రైవర్‌ను మీరే ఇచ్చారు. మరి మీ ప్రభుత్వ డ్రైవర్ నడుపుతున్న వాహనానికి, మీరు ఏర్పాటు చేయాల్సిన పైలట్, రోప్ పార్టీల భద్రతా ఏర్పాట్లకు మీదే కదా బాధ్యత?" అని ప్రశ్నించారు. ఈ ఘటనపై ఆరోజు ఎస్పీ ఇచ్చిన స్టేట్‌మెంట్ సంగతి ఏమిటని కూడా జగన్ ప్రస్తావించారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే చంద్రబాబు ఇటువంటి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. "గతంలో మీరు ఇచ్చిన హామీలు, బాండ్లు, మేనిఫెస్టోలోని అబద్ధాలు, మోసాలను నేను ప్రెస్ మీట్ పెట్టి బయటపెట్టాను. మీ పాలనా వైఫల్యాలు, రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో మీరు చేస్తున్న భయంకర పాలన, రాష్ట్రంలో విచ్చలవిడి అవినీతి, ఖజానాకు జరుగుతున్న నష్టం, రైతులు, అక్కచెల్లెమ్మలు, పిల్లల బతుకులు అతలాకుతలం అవుతున్న తీరును ఎత్తిచూపితే, వాటికి సమాధానం చెప్పలేక, ప్రజల్లో మీపై ఉన్న వ్యతిరేకతను, నాపై ఉన్న ప్రేమను చూసి తట్టుకోలేక, మీరు మరింత దిగజారి డైవర్షన్ రాజకీయాలు చేయడం హేయమైన చర్య" అని జగన్ విమర్శించారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకుని మారాలని హితవు పలికారు. సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాల గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్నప్పుడు జరిగిన దురదృష్టకర ఘటన తన దృష్టికి వచ్చిందని జగన్ తెలిపారు.

## చంపేస్తామంటూ ఎంపీ రఘునందన్ రావుకు బెదిరింపు కాల్!

- మొదటి పేజీ తరువాయి

ఆ సమయంలోనే ఆయనకు బెదిరింపు కాల్ వచ్చింది. మధ్యప్రదేశ్ నుంచి ఫోన్ చేస్తున్నానని, మావోయిస్టునని పరిచయం చేసుకున్న ఆ వ్యక్తి, రఘునందన్ రావును సాయంత్రంలోగా చంపేస్తామని బెదిరించాడు.

## తెలంగాణ పంచాయతీ ఎన్నికలపై హైకోర్టులో వాదనలు పూర్తి.. తీర్పు రిజర్వ్

- మొదటి పేజీ తరువాయి

భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది.రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పదవీకాలం ముగిసినా ఎన్నికలు సకాలంలో నిర్వహించడం లేదని, వెంటనే ఎన్నికలు జరిపేలా ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ దాదాపు ఆరు వేర్వేరు పిటిషన్లు హైకోర్టులో దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై గత కొంతకాలంగా ధర్మాసనం విచారణ జరుపుతోంది. తాజాగా జరిగిన విచారణలో, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకునేందుకు తమకు కేవలం నెల రోజుల గడువు సరిపోతుందని ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. మరోవైపు, ఎన్నికల ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా పూర్తి చేయడానికి కనీసం 60 రోజుల సమయం అవసరమని రాష్ట్ర ఎన్నికల సంఘం ధర్మాసనాన్ని కోరింది. ప్రభుత్వం, ఎన్నికల సంఘం తమ తమ వాదనలను సమర్పించాయి. పిటిషనర్ల తరపు న్యాయవాదులు కూడా తమ వాదనలను వినిపించారు.

## ఇజ్రాయెల్ దాడుల్లో మృతుల సంఖ్య 500కు చేరింది

ఇరాన్‌పై ఇజ్రాయిల్ కొనసాగి స్తున్న దాడుల కారణంగా మృతుల సంఖ్య 500కు చేరిందని ఇరాన్ మీడియా వెల్లడించింది. ఈ దాడుల్లో సుమారు మూడు వేల మంది గాయపడినట్లు ఆ దేశ ఆరోగ్య శాఖ అధికారికంగా ప్రకటించింది. జూన్ 13వ తేదీ నుంచి ఇజ్రాయిల్, ఇరాన్‌పై దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ మీడియా సంస్థలపై ఇరాన్ ప్రభుత్వం ఆంక్షలు విధించడంతో, ఆ దేశంలోకి ప్రవేశించడం అనేక వార్తా సంస్థలకు సాధ్యపడటం లేదు. దీంతో, ఇజ్రాయిల్ దాడుల వల్ల జరిగిన వాస్తవ నష్టంపై స్పష్టమైన అంచనాకు రావడం కష్టతరంగా మారింది. అయితే, ఇరాన్‌లో పనిచేస్తున్న మానవ హక్కుల సంస్థలు మాత్రం మృతుల సంఖ్య అధికారిక లెక్కల కంటే రెట్టింపుగా ఉండవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ గగనతలంలోకి వాణిజ్య విమానాలు ప్రవేశించడం లేదు. తాజా సమాచారం ప్రకారం, ఇరాన్‌తో పాటు ఇరాక్, సిరియా, జోర్డాన్, లెబనాన్ గగనతలాలను కూడా వాణిజ్య విమానయాన సంస్థలు పూర్తిగా దూరం పెట్టినట్లు తెలుస్తోంది. దీని ప్రభావంతో దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం సుమారు 120 విమానాలు ఆలస్యంగా నడిచాయి. జోర్డాన్‌లోని క్వీన్ అలియా అంతర్జాతీయ విమానాశ్రయంలో దాదాపు 40 శాతం విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. యునైటెడ్ ఎయిర్‌లైన్స్ సంస్థ దుబాయ్‌కి వెళ్లే తమ విమానాలను జూలై 3వ తేదీ వరకు రద్దు చేయగా, బ్రిటీష్ ఎయిర్‌వేస్ కూడా దుబాయ్, దోహాలకు తమ విమాన సర్వీసులను నిలిపివేసినట్లు ప్రకటించింది. ఈ పరిణామాలు పశ్చిమాసియాలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

## పార్టీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలను బహిష్కరించిన అఖిలేశ్ యాదవ్

ఉత్తరప్రదేశ్‌లో రాజకీయ సమీక రణాలు వేగంగా మారుతున్న తరుణంలో, ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ముగ్గురు సిట్టింగ్ శాసనసభ్యులను పార్టీ నుంచి బహిష్కరిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటంతో పాటు, బీజేపీతో వీరికి సన్నిహిత సంబంధాలున్నాయని ఎస్పీ తీవ్ర ఆరోపణలు చేసింది.వివరాల్లోకి వెళితే, గోసాయిగంజ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభయ్ సింగ్, గౌరీగంజ్ ఎమ్మెల్యే రాకేష్ ప్రతాప్ సింగ్, ఉంచహార్ శాసనసభ్యుడు మనోజ్ కుమార్ పాండేలను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించినట్లు సమాజ్‌వాదీ పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ప్రకటించింది. ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించారని, మత ప్రాతిపదికన ప్రజలను విభజించే భావజాలం కలిగిన పార్టీతో చేతులు కలిపారని ఎస్పీ తన ప్రకటనలో తీవ్రంగా ఆక్షేపించింది.తమ రాజకీయ వైఖరిని సరిదిద్దుకోవడానికి ఈ ముగ్గురు ఎమ్మెల్యేలకు తగినంత సమయం ఇచ్చామని, అయినప్పటికీ వారిలో మార్పు రాలేదని పార్టీ అధిష్ఠానం పేర్కొంది. ఈ నేపథ్యంలో, పార్టీ ప్రయోజనాలను, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, వీరిని బహిష్కరించడం తప్ప మరో మార్గం లేదని స్పష్టం చేసింది. 2024లో జరిగిన రాజ్యసభ ఎన్నికల సమయంలో ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీ విప్‌ను ధిక్కరించి, బీజేపీ అభ్యర్థులకు అనుకూలంగా ఓటు వేశారని సమాజ్‌వాదీ పార్టీ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. అప్పటి నుంచే వీరిపై పార్టీ నాయకత్వం గుర్రుగా ఉందని, సరైన సమయంలో చర్యలు తీసుకుంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. తాజా నిర్ణయంతో ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో ఈ పరిణామం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## వాళ్లు 5 ఏళ్లలో సాధించలేనిది మేం ఏడాదిలో సాధించాం!

జూన్ 4... రాష్ట్ర చరిత్రను మార్చిన రోజు, ప్రజాస్వా మ్యం గెలిచిన రోజు... బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం గొప్పతనం ఏంటో మరోసారి తెలిసిన రోజు అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి పాలనకు ఏడాది నిండిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లోకేశ్ ప్రసందించారు. అందరూ కూటమి గెలిచింది, టీడీపీ గెలిచింది, జనసేన గెలిచింది, బీజేపీ గెలిచింది అంటున్నారు... గెలిచింది కూటమి కాదు గెలిచింది ప్రజలు అని స్పష్టం చేశారు. 94 శాతం స్ట్రైక్ రేట్.. 175కి 164 స్థానాలులతో ప్రజలు రికార్డులు బద్దలు కొట్టారు... చరిత్రను తిరగరాశారు... ఇది ప్రజా విజయం అని లోకేశ్ అన్నారు.

## జగన్ ను జైలుకు పంపాలని కుట్ర పన్నుతున్నారు... అది ఫేక్ వీడియో

సత్తెనపల్లిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ ముఖ్య మంత్రి జగన్ ను ఏ2గా చేర్చడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపు తోంది. జగన్ ప్రయాణిస్తున్న కాన్వా య్‌లోని వాహనం చక్రాల కింద పడి సింగయ్య మృతి చెందినట్లు కొన్ని వీడి యోల ఆధారంగా పోలీసులు నిర్ధారిం చారు. ఈ మేరకు వాహన డ్రైవర్‌తో పాటు మరో ఆరుగురిపై కేసు నమోదు చేయగా, అందులో జగన్‌ను రెండో నిందితుడిగా పేర్కొన్నారు. ఈ పరిణామంపై వైసీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాజీ మంత్రి రోజా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. జగన్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక, ఆయన్ను అక్రమ కేసుల్లో ఇరికించి జైలుకు పంపాలని కుట్ర పన్నుతున్నారని దుయ్యబట్టారు. ప్రజల దృష్టిని తమ వైఫల్యాల నుంచి మళ్లించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇలాంటి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ నెల 18వ తేదీన జరిగిన ఘటనలో సింగయ్య మృతికి జగన్ కారు కారణం కాదని ఎస్పీయే చెప్పారని, కానీ 22వ తేదీన ఒక ఫేక్ వీడియోను బయటకు తెచ్చి, జగన్ కారు వల్లే ప్రమాదం జరిగిందని కట్టుకథ అల్లుతున్నారని రోజా ఆరోపించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో పూర్తిగా నకిలీదని, దాన్ని ఎక్కడ పరీక్షించినా అది ఫేక్ అని తేలుతుందని ఆమె పేర్కొన్నారు. ఇది పూర్తిగా జగన్‌పై కక్ష సాధించి, ఆయనను ఇబ్బందులకు గురిచేయాలనే దురుద్దేశంతో చేస్తున్న కుట్ర అని రోజా ఆరోపించారు.

## మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా" తెల్లం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 23,**చర్ల మండలం కలివేరు గ్రామంలో 100 జి ఎల్ ఎస్ ఆర్ మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

కలివేరు గ్రామానికి వాటర్ ట్యాంక్ మంజూరు చేసినందుకు స్థానిక ప్రజలు, మండల నాయకులు కలిసి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చేతుల మీదగా కొబ్బరికాయ కొట్టి, పలుగుపట్టి మట్టిని తవ్వి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం గ్రామ పంచాయతీ ఎదుట బిఆర్ఎస్ పార్టీ ధర్నా.

- గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాసరావుకి వినతిపత్రం అందజేత.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 23,**భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల లో పారిశుద్ధ్యం పనులు వెంటనే చేయాలి, వీధిలైట్లు ప్రతి కాలనీలో వేయాలి, డ్రైనేజీ పూడిక లు తీయాలి, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ మానే రామకృష్ణ ఆధ్వర్యం లో భద్రాచలం గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాసరావుకి వినతి పత్రం అందజేశారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వా 18 నెలల పాలన గడిచిన సరే ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలు సోమవారం వరకు కూడా అమలు కాలేదు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేసేంతవరకు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున ప్రభుత్వం పై ఆందోళన చేస్తూ ప్రశ్నిస్తూనే ఉంటాం భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హామీలన్నీ అమలు చేసేంతవరకు కూడా దశల వారి ఆందోళన కార్యక్రమం చేపడుతూ ఉంటాం అని మానే రామకృష్ణ అన్నారు.

ఈ కార్యక్రమానికి భద్రాచలం బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ నాయకులు బి ఆర్ టి యు నాయకులు మరియు మహిళా నాయకులు కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున వచ్చి గ్రామ పంచాయతీ ఎదుట ఆందోళన చేశారు.

## జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన భద్రాద్రి జిల్లా క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే తెల్లం.

- జిల్లా పవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్)జూన్ 23,**ఆగస్టు 02 నుండి 07 వరకు కేరళలో జరిగే జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు. అభినందించారు. క్రీడాకారు లు అందరూ బంగారు పతకాలు సాధించాలని కోరుకుంటూ, ప్రత్యేకంగా గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకుని పోటీలలో పాల్గొనబోతున్న డీవీ శంకర్రావుని జాతీయ స్థాయిలో బంగారు పతకం తేవాలని ప్రోత్సాహించారు. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మహంతి వెంకటకృష్ణాజి మాస్టర్-2 కేటగిరీలోని 74 కేజీల విభాగంలో, డివి శంకర్రావు గారు మాస్టర్ 4 కేటగిరిలోని 83 కేజీల విభాగంలో, పాల్వంచకు చెందిన కిలారి భవాని శంకర్ మాస్టర్ 2 కేటగిరిలోని 93 కేజీల విభాగంలో , మేదరమెట్ల రంగారావు మాస్టర్ 2 కేటగిరిలోని 105 కేజీల విభాగంలో ఎంపికైనట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులు గతం లో జిల్లా స్థాయి , రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి ( సిటీ స్టైల్ జిమ్ కోచ్ ) జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా జాయింట్ సెక్రెటరీ గుగులోత్ శోభన్ నాయక్, భద్రాచలం పంచాయతీ ఈవో శ్రీనివాస్, ఎండి నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను తక్షణమే మంజూరు చేయాలి.

**కొత్తగూడెం కార్పొరేషన్ లో పారిశుద్ధ్య పనులు మెరుగు పరచాలి.**

**దోమల నివారణకు చర్యలు చేపట్టి, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలి:**

**కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 23,**భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాలు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు సూచన మేరకు సోమవారం కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్ మేనేజర్ ప్రసాద్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన ధర్నాలో సీతాలక్ష్మి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్యన్ని మెరుగుపరచాలని అన్నారు. వెంటనే దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయించాలని సూచించారు. కొత్తగూడెంలో అర్హులైన పేదలందరికీ తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని కోరారు. అన్ని వీధుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. డ్రైనేజీలో పేరుకు పోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని చెప్పారు. మిషన్ భగీరథ పథకం కోసం ఎక్కడికక్కడ పైప్ లైన్ ల కోసం తవ్విన గుంటలను పూడ్చి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి. తవ్విన గుంటల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదాన్ని సీఎం రేవంత్ రెడ్డి మరిచారని విమర్శించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలని తెలిపారు.

ఈ నిరసన ధర్నాలో మాజీ కౌన్సిలర్లు ప్రసాద్, పల్లపు రాజు, మైనారిటీ సెల్ నాయకులు ఖాజా భక్ష్, మునీర్, హుస్సేన్, ఎస్సీ సెల్ రామిళ్ళ మధు, ఎస్టీ సెల్ నాయకులు పూర్ణచందర్, అజ్మీరా విజయ్, రాజ మల్లయ్య, షమ్మీ, మొయినుద్దీన్, సూరి, అశోక్, నగేష్, బాబు జానీ, నాగ రాజు, మజీద్, అన్వర్ ఖాజా, తుంగ కనకయ్య, ఆర్ శ్రీనివాస్,వెంకట రమణ,రమేష్ శ్రీదేవి, శైలజ, కోమల, శ్రీనిజ, సుందర్ పాసి, టింకు, సోనీ పాసి, సౌజన్య, ఆశ, మాధవి, స్వర్ణ, లక్ష్మి, కమల, విజయ, జి విజయ, సుహాని, మహేశ్వరి, రమణ, శ్రావణ్, నసీమా, మహబూబ్, షేక్ బాజీ, షేక్ బిబి, సత్యవతి, ఖంరుణ్నిసా, షణ్ముఖ, సిద్దు, బన్ను, అమన్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాలలో నివసించే యువత అన్ని రంగాల్లో ముందుండే విధంగా పోలీస్ శాఖ కృషి చేస్తుంది.



- అడిషనల్ ఎస్పీ నరేందర్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 23,**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాలు మరియు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు,మైదాన ప్రాంతాల్లోని వలస గిరిజన యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగానే రవాణా శాఖ అధికారుల సహకారంతో గుండాల పోలీసుల ఆధ్వర్యం లో గుండాల మండలంలోని 100 మంది యువకులకు డ్రైవింగ్ లైసెన్సులను ఇప్పించడం జరిగినది. వారికి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ(ఆపరేషన్స్ ) జి.నరేందర్ చేతుల మీదుగా లైసెన్స్ కాపీలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్ ) జి. నరేందర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో,ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు. వారికి క్రీడా పోటీలు నిర్వహించడం,మెడికల్ క్యాంపు లు నిర్వహించడం, ఉద్యోగాలు సాధించేలా వారిని ప్రోత్సహించి కోచింగ్ ఇప్పించడం వంటి కార్యక్రమాల ను చేపట్టడం జరుగుతుందని అన్నారు. కొంతమంది ఏజెన్సీ ప్రాంత యువత మద్యానికి బానిసలై వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. కనీసం డ్రైవింగ్ లైసెన్సులు కూడా లేకుండా పోలీసుల వాహన తలిఖీలలో పట్టుబడుతున్నారని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్ లను ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండలంలోని యువతను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రవాణా శాఖ అధికారుల సహకారంతో డ్రైవింగ్ లైసెన్సు ఇప్పించిడంలో కృషిచేసిన గుండాల సీఐ రవీందర్,కానిస్టేబుల్ శంకర్ ను ప్రత్యేకంగా అభినందించినారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డి.యస్.పి. యన్.చంద్రభాను,గుండాల సీఐ లోడిగ రవీందర్,గుండాల యస్.ఐ రవూఫ్ మరియు గుండాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో లైవ్ ఇంటరాక్షన్ ప్రోగ్రాం.



**సి కే న్యూస్ జూన్ 23 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో ఎస్సీఈఆర్టీ వారిచే ఇన్స్పైర్ స్కీము ల ప్రతి సంవత్సరం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే విద్యార్థుల సైన్స్ ప్రాజెక్ట్ ల నామినేషన్స్ కోసం లైవ్ ఇంటరాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు . సైన్స్ ఉపాధ్యాయులు కవిత, సురేష్ లు సమన్వయకర్త గా వ్యవహరించారు . డాక్టర్ చాంద్ మైక్రో బయాలజీ ఆచార్యులు ,సుస్థిర పర్యావరణం, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆటోమేషన్, బయోటెక్నాలజీ వ్యవసాయం గ్రామీణాభివృద్ధి, ప్రజారోగ్యం లాంటి రంగాలలో వినూతనంగా ప్రజల ఉపయోగార్థం ఎలాంటి సైన్స్ ప్రాజెక్టు చేయవచ్చు అనే అంశాల నిజ ఉదాహరణలతో వివరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి పదోనోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ, ఇన్స్పైర్ అవార్డుల కోసం పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టు తయారు చేయడం వల్ల వారిలో శాస్త్రీయ అభిరుచి, శాస్త్రీయ దృక్పథం పెంపొంది ప్రశ్నించే తత్వం , సృజనాత్మకత, రీసెర్చ్ మెథడాలజీ, జట్టులో పనిచేసే భావన పెరుగుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మజ, రాజమ్మ కిరణ్ మై, రామకృష్ణ ,సుధీర్ రెడ్డి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒలంపిక్ క్రీడలతో స్నేహం, సౌభ్రాతృత్వం,శాంతియుత, దృఢత్వం,మరియు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడం.



**చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి**

**జూన్ 23 ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల కేంద్రంలో సోమవారం నాడు ఒలంపిక్ క్రీడలు పూర్తి చరిత్ర తెలుసుకోవాలంటే పురాతన గ్రీస్ నుండి ఆధునిక కాలం వరకు వీటిని పరిశీలించవచ్చు పురాతన ఒలంపిక్ క్రీడలో క్రీస్తుపూర్వం ఎనిమిదో శతాబ్దం నుండి క్రీస్తుశకం నాలుగవ శతాబ్దం వరకు ఒలంపియాలో జ్యూస్ దేవతను గౌరవించడానికి జరిగాయి. ఆధునిక ఒలంపిక్ క్రీడలు 1896లో గ్రీస్ దేశంలోని ఏథెన్స్ లో ప్రారంభమయ్యాయి. బారన్ పియరి డీకొబెర్టన్ చొరవతో జరిగాయి. పురాతన ఒలంపిక్ క్రీడలు గ్రీకు దేవత జ్యూస్ ను గౌరవించడానికి ఒలంపియాలో ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరిగే మతపరమైన పండుగలో భాగంగా జరిగేవి. మొదటి రికార్డు చేయబడిన క్రీడలు క్రీస్తుపూర్వం 1876 లో జరిగాయి అయితే ఈ క్రీడలు కనీసం 500 సంవత్సరాల క్రితం ప్రారంభమయ్యాయని నమ్ముతారు. పురాతన ఒలంపిక్ క్రీడల్లో పరుగు పందెం, మల్లయుద్ధం, గుర్రపు స్వారి, కత్తి యుద్ధం క్రీడల్లో మొదట పోటీలు ఉండేవి. క్రీస్తు శకం 393లో రోమన్ చక్రవర్తి తియోడోస్ డోసియస్ వాటిని నిషేధించే వరకు క్రీడలు కొనసాగాయి. పురాతన ఒలంపిక్ క్రీడల నుండి ప్రేరణ పొందిన బారన్ పియరి ఢీకొబెర్టన్ 1894లో అంతర్జాతీయ ఒలంపిక్ కమిటీ ఐఓసిని స్థాపించారు. 1896లో గ్రీస్ దేశం లోని ఏథెన్స్ లో మొదటి ఆధునిక ఒలంపిక్ క్రీడలు జరిగాయి. అప్పటినుండి ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి వేసవి ఒలంపిక్ క్రీడలు జరుగుతున్నాయి. 1924 నుండి శీతాకాలపు ఒలింపిక్ క్రీడలు కూడా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలు ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి వేసవి ఒలంపిక్ క్రీడలకు ప్రత్యామ్నాయంగా జరుగుతాయి. ఒలంపిక్ ఉద్యమం యొక్క లక్ష్యం యువతను క్రీడల ద్వారా ఒలంపిక్ సిద్ధాంతానికి అనుగుణంగా శాంతియుత మరియు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడానికి దోహదపడడం ప్రపంచంలోని వివిధ దేశాల నుండి అథ్లెట్లు ఒలంపిక్ క్రీడలలో పాల్గొంటారు. మరియు వారి దేశం కోసం పోటీ పడతారు ఒలంపిక్ క్రీడలు, క్రీడలు స్నేహం మరియు సౌభ్రాతృత్వం కోసం ఉద్దేశించినవని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, చేగుంట మండలం ఏం,ఈ,ఓ నీరజ ఉమ్మడి మెదక్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కరణం గణేష్ రవికుమార్ ఐత పరంజ్యోతి,ఫిజికల్ డైరెక్టర్లు శారద, శంకర్, ప్రవీణ్, కరణం మల్లీశ్వరి, పీఈటీలు స్వామి, బాలరాజ్ యువతీ యువకులు క్రీడాకారులు క్రీడాకారిణులు ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు దాదాపు 500 మంది వరకు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.

- ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో.
- గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగె నరసింహ మరియు కమిటీ సభ్యుల సమక్షంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 23.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం కాంగ్రెస్ కమిటీ సభ్యుల సమక్షంలో లబ్ధిదారులు పాల్గొని ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ మరియు కాంగ్రెస్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అరూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.

**ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో.**

**జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఆధ్వర్యంలో.**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 23.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చెసిన %ణజజ% ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి . ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, మచ్చ గిరి గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్ , బుర్ర శ్రీశైలం,దమెర అంజయ్య , ,రెబస్ సత్తయ్య , మర్రి ముత్యాలు, చెమయ్య, వేముల ఎటయ్య,రెబస్ నరేష్, కోపుల మధు,జినుకల ,భోగారం కిష్టయ్య, వేముల నరసింహ, పోలపాక నరసింహ, చిన్నపాక అండాలు ,వేముల శాంతమ్మ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# రైతు సదస్సు వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (సాయి కౌశిక్),జూన్ 23,** రైతు భరోసాలో భాగంగా రాష్ట్రంలోని వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా 9000 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ప్రభుత్వం సచివాలయం వద్ద నిర్వహించే రైతు సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలో ని రైతు వేదికల నుండి రైతులు ప్రత్యక్షంగా వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు సదస్సులు ప్రత్యక్షంగా వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మంగళవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నాలుగు గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో మరియు వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలన్నారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అయినదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి రైతు వేదిక వద్ద పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు వేదికల వద్ద హాజరైన రైతుల వివరాలను నమోదు చేసి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.




## రాష్ట్రంలో గొల్ల కురుమల సమస్యల కొరకు అంతరించిపోతున్న కులవృత్తులను కాపాడుటకు559..1016 జీవోలను సరి చేయాలి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 23.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ. గొల్ల కురుమలను ఉద్దేశించి ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్ గారు మాట్లాడుతూ ప్రకృతి పరంగా గ్రామాలలో వృత్తిదారుల సమస్యలపై జిల్లాలలో పోరాటాల ద్వారా సమస్యలను పరిష్కరించుటకు నూతన కమిటీ ఎన్నిక జరిగినది అధ్యక్షులుగా దేశ బోయిన సూర్యనారాయణ,ఉపాధ్యక్షులుగా జల్లి నరసింహ,ప్రధాన కార్యదర్శిగా సోము రమేష్,డైరెక్టర్లు,జంగ శ్రీను వాస్ ,చుక్కల బాలయ్య,గాజుల చంద్రయ్య రాసాల మల్లేశం,శ్రీశైలం యాదవ్,బిట్కూరి బీరప్ప,పావిరాల శ్రీశైలం,బత్తుల పరిశ్రమలు యాదవ్,చాప అశోకు,బుడిగే నర్సింగరావు,మలుగ గౌరయ్య,బాల కొమురయ్య కాకర్ల ఉపేందర్,దేశబోయిన నరసింహ,కడారి నరేష్,యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీగా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగినది

## ఈపి ఆపరేటర్స్ సి గ్రేడ్ పదోన్నతుల నోటిఫికేషన్ విడుదల చేయాలి.

- ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్ కి వినతి పత్రం అందజేసిన ఆపరేటర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 23,** ఈపి ఆపరేటర్స్ సి గ్రేడ్ పదోన్నతుల నోటిఫికేషన్ విడుదల చేయాలనీ డిస్ క్వాలిఫైడ్ అయిన ఐదుగురు ఆపరేటర్లకు బ్యాక్ డేటు ఇచ్చి న్యాయం చేయాలని, స్పెషల్ గ్రేట్ మరియు బి గ్రేడ్ ఆపరేట్లకు పదోన్నత లేఖలు వెంటనే అందజేయాలని కోరుతూ సోమవారం సాయంత్రం మణుగూరు ఏరియా ఈపి ఆపరేటర్ల ఆధ్వర్యంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈపి ఆపరేటర్ల సమన్వయకర్త యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ కొత్తగూడెం రీజియన్ స్థాయి ఈ పీ ఆపరేటర్లకు సంబంధించి "ఏ" గ్రేడ్ పదోన్నతుల ఆర్డర్స్ లెటర్లు అభ్యర్థులకు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా యాజమానికి కృతజ్ఞతలు కూడా తెలియజేసుకుంటున్నామన్నారు. అదేవిధంగా హయ్యర్ గ్రేడ్ ఆపరేటర్లకు పదోన్నతులు ఇచ్చిన వెంటనే తమకు కూడా సీ గ్రేడ్ పదోన్నతులు ప్రక్రియ ప్రారంభం అవుతుందని వేయికళ్లతో ఎదురుచూస్తున్నటువంటి జూనియర్ ఆపరేటర్లకు కూడా సకాలంలో పదోన్నతులు ఇచ్చి ప్రోత్సహించాల్సి ఉంది దీనికై "డి" గ్రేడ్ లో రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసి అర్హులైన ఆపరేటర్లకు సీ గ్రేడ్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాటు జాప్యం చేయకుండా సకాలంలో గ్రేడ్ టెస్ట్ ల ప్రక్రియ పూర్తిచేసి "సి"గ్రేడ్ పదోన్నతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు ఈ పి ఆపరేటర్ల సీ గ్రేడ్ పదోన్నతుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి ,బి మరియు స్పెషల్ గ్రేడ్ పదోన్నతుల ఆర్డర్స్ త్వరిత గతిన ఇవ్వాలో,డి గ్రేడ్ పదోన్నతుల అర్హత పరీక్షలలో డిస్ క్వాలిఫైడ్ అయి తిరిగి రీ టెస్టులో క్వాలిఫైడ్ అయిన ఐదుగురకి బ్యాక్ డేట్ ఇచ్చి న్యాయం చేయాలి ఈ కార్యక్రమంలో సింధీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మునగాల తుర్కపల్లి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేసిన ఎక్స్ ఎంపిటిసి సతీష్ గౌడ్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 23.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ఎం తుర్కపల్లి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సొంత నిధులతో ఎక్స్ ఎంపీటీసీ పల్స%శీ% సత్యనారాయణ గౌడ్ విద్యార్థులకు నోటుబుక్స్ లు అందజేసినారు, ఈ కార్యక్రమానికి ప్రముఖులు శ్రీ బద్దం శ్రీకాంత్ రెడ్డి కొర్లపల్లి రమేష్ నోముల నరేందర్ బ%శీ%ట్టు స్వామి బ%శీ%ట్టు నరసింహ అంగన్వాడి టీచర్ పర్స%శీ% సరిత మరియు ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా ఉచిత నోట్ బుక్కులు అందజేసిన పల్సం సతీష్ గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చేయాలని ఆశించినారు.

## మొక్కలు నాటిన భద్రాచలం బీజేపీ నేతలు.




డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 23,**భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, జాతీయతకు జీవితాన్ని అంకితం చేసిన మహానేత డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్)ను పురస్కరించు కుని సోమవారం భద్రాచలం పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు.


ఈ కార్యక్రమంలో భాగంగా ముఖర్జీ చిత్రపటానికి పూల మాలలు వేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు గుర్తుగా మొక్కలు నాటడం జరిగింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మాలి హాజరై మాట్లాడుతూ: "ముఖర్జీ 'ఏక్ దేశ్ మే దో విధాన, దో ప్రధాన్, దో నిర్మాణ్' అనే వ్యవస్థను వ్యతిరేకిస్తూ కాశ్మీర్ కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి. దేశ సమగ్రత కోసం ఆయన చేసిన పోరాటం తరం తరాలకు మార్గదర్శిగా నిలుస్తుంది. బీజేపీ కార్యకర్తలు ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ దేశభక్తిని జీవన విధానంగా మలుచుకోవాలి." అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు: పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్: నిడదవోలు నాగబాబు, భద్రాచలం సీనియర్ నాయకులు: ములిశెట్టి రాంమోహన్ రావు, పిసి కేశవ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి: ములిశెట్టి నిఖిల్, గిరిజన మోర్చా మండల కార్యదర్శులు: కణితి నవీన్, వినోద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వేములకొండలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన.

- ఎమ్మెల్యే సహకారంతో.
- గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 23.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల నాయకులు లబ్ధిదారులతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవడం పేద ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు, ఇళ్ళు మంజూరు అయిన ప్రతి ఒక్కరు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని విడతల వారిగా ప్రభుత్వ నిబంధనల మేరకు ఐదు లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో మొదటి విడతగా 27 ఇళ్ల మంజూరు అయ్యాయని చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ 200 యూనిట్ల లోపు ఇండ్లకు ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ పేదలకు సన్న బియ్యం పంపిణీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం అనేక పథకాలు అమలు జరుగుతున్నాయని చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ సర్పంచ్ ఎలగందుల కృష్ణమూర్తి మాజీ వార్డు నెంబర్ కాడిగళ్ల రవి పులిపలుపుల రాములు గౌడ్ మండల కో-ఆప్షన్ మాజీ మెంబర్ ఎస్.కె రసూల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం కార్యదర్శి ఏనుగుల నరసింహ కాడిగళ్ల లింగయ్య కాడిగళ్ల రమేష్ కోయగూర రామ్ మల్లు వడ్డబోని మల్లయ్య వీరమల్ల లక్ష్మణ్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పగిళ్ల సునీత వడ్ల శంకరమ్మ గుండు సరిత పులిపలుపుల అర్చన తదితరులు పాల్గొన్నారు

## రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై ప్రభుత్వం పునరాలోచించాలి.

- మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ 3% చేయాలి.
- హైడ్రాతో రియల్ ఎస్టేట్ వ్యాపారం సర్వనాశనం.
- ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కార్యాలయాలను నిర్మించాలి.
- తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్.




**సి కె న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై పునరాలోచించాలని ఒకవేళ మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ 3% చేయాలని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ గార్డెన్ దగ్గర జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజిస్ట్రేషన్ చార్జీలను గత ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. తిరిగి నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితే సామాన్య ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు కానుందని వివరించారు. మార్కెట్ విలువలు పెరగడం వల్ల సామాన్య ప్రజలకు బిల్డింగ్ పర్మిషన్ తో పాటు ఎల్ ఆర్ ఎస్ కు విపరీతంగా డబ్బులు ఖర్చు అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ రేట్లు పెంచడంతో సామాన్య ప్రజలు కనీసం ఇంటిని నిర్మించుకునే పరిస్థితిలో ఉండలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న చార్జీలని అమలు చేయాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఎల్ అర్ ఎస్ కోసం ఆన్లైన్లో రూ. 10,000 రూపాయలు చెల్లించిన వారికి మున్సిపాలిటీ అధికారులు ఆప్షన్ తీసుకోవట్లేదని తెలిపారు. ఎల్ఆర్ఎస్ పెండింగ్ లేకుండా రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కొరకు వెయ్యి రూపాయలు కట్టినవే అమలు చేస్తున్నారు తప్ప పదివేల రూపాయలు చెల్లించిన వారికి ఎల్లారీస్ రెగ్యులరైజేషన్ చేయడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా . 142 సబ్ రిజిస్టర్ ఆఫీసులు ఉన్న వాటిలో పదుల సంఖ్యలో మాత్రమే సొంత భవనాలు ఉన్నాయని అద్దె భవనాలకు బదులుగా ప్రభుత్వం నూతన సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేటలో కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఎనిమిది గుంటల స్థలం భూమి యజమానులు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు రిజిస్ట్రేషన్ చేశారని చెప్పారు. నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హైడ్రా వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం సర్వనాశనమైందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఆధారపడ్డ ఎన్నో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, పట్టణ గౌరవ సలహాదారుడు, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు ఐతగాని మల్లయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి గిరీశం, పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్, సత్యనారాయణ రెడ్డి, నాగయ్య, పట్టణ కార్యదర్శి రాపర్తి జానయ్య, పట్టేటీ కిరణ్, సారగండ్ల కోటేషూ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య,కిషోర్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి (బలిదాన్ దివాస్) సందర్భంగా





**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్ మండల కేంద్రంలోని హై స్కూల్ ఆవరణలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. తదనంతరం డాక్టర్ శ్యామ్రప్రసాద్ ముఖర్జీ గారి ఫోటో కి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ జిల్లా కార్యవర్గ సభ్యులు బొబ్బలి ఇంద్రారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ బిజెపి బూత్ అధ్యక్షులు రాగటి మత్స్యగిరి గౌడ్ లోడి వెంకటయ్య గౌడ్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ గౌడ్ సోషల్ మీడియా కో కన్వీనర్ బండారి సాయి కృష్ణ సీనియర్ నాయకులు యాస శ్రీనివాస్ రెడ్డి యువ నాయకులు పరమదేవర శివరాజ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# ధర్మాజీ గూడెం పాల సంఘం నూతన చైర్మన్ గా రాచకొండ కృష్ణయ్య



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జూన్23:**చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం గ్రామంలో పాల సంఘం ఎన్నికల అధికారి చెరుకు మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం అధ్యక్షులు డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా రాచకొండ కృష్ణయ్య, డైరెక్టర్లు గా ఉదరి ఎల్లయ్య ,జంగం అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తానని రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో తాజా మాజీ చైర్మన్ సామిడి అంజిరెడ్డి, డైరెక్టర్లు సామిడి లింగారెడ్డి, జక్కలి యాదయ్య, జంగం రమేష్, జువ్వి నరసింహ, బద్రి బుచ్చయ్య, యముడాల రాములమ్మ, రైతులు పిసాటి లింగారెడ్డి, కొంతం ఎల్లారెడ్డి, ఉదరి ఇస్తారి, ఉదరి యాదయ్య, సామిడి యాదిరెడ్డి ,రాచకొండ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి ...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -23:**ప్రజావాణి అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అర్జీలు స్వీకరించారు.

ఖమ్మం పట్టణం పంపింగ్ వెల్ రోడ్డు గ్రీన్ మార్కెట్ ప్రాంతానికి చెందిన కొప్పు ప్రభావతి, కొప్పు పద్మావతి, కొప్పు సంపత్ కుమార్ లు 30వ డివిజన్ సర్వే నెంబర్ 135, 136 లో తమ ముగ్గురికి 4716 చదరపు గజాల స్థలం ఉందని, ఇందులో 616 గజాలు నగర పాలక సంస్థ ఆక్రమించి పార్క్ కట్టారని, తమ భూములు తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ఖమ్మంకు రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

చింతకాని గ్రామానికి చెందిన పి. జగన్నాథం తాను నిరుపేద దివ్యాంగుడినని, తనకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన సి.హెచ్. రామారావు సర్వే నెంబర్ 220 నందు 2 ఎకరాల 27 గుంటల వ్యవసాయ భూమి ఉందని, దీనిని కాలువ అలైన్మెంట్ కోసం సేకరణ చేశారని, మారిన అలైన్మెంట్ ప్రకారం ఒక ఎకరం 20 గుంటలు మాత్రమే స్వీకరించారని, సేకరించిన భూమిలో ఒక ఎకరం 7 గుంటల భూమి మిగిలిందని, దీనిని తిరిగి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించి నివేదికను 7 రోజులలో అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

కొణిజర్ల మండలం బొట్లకుంట గ్రామానికి చెందిన గుర్రం అమృతమ్మ తన భర్తకు అంగవైకల్యం ఉందని, తాము చాలా పేదరికంలో ఉన్నామని, తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో సిహెచ్. స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట మెదక్ రోడ్డు కు 45 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి శాంక్షన్ 18 నెలలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాను.

- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు



**జూన్ 23 ( సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మెదక్ రోడ్డు గేటు గత కొన్ని సంవత్సరాలుగా చేగుంట లోని రైల్వే గేటు దగ్గర చేగుంటతో పాటు చుట్టుపక్కల గ్రామాల చిరకాల వాంఛ అయినటువంటి రైల్వే ఓవర్ బ్రిడ్జి 45 కోట్లతో సాంక్షన్ అయినట్టు ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఎన్నికల్లో దుబ్బాక ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసేటప్పుడు చేగుంట చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మేజర్ గా రెండు కోరికలు కోరినట్టు అందులో ఒకటి రెడ్డిపల్లి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు ఉన్న రెడ్డిపల్లి బైపాస్ వద్ద బ్రిడ్జి ఇంకొకటి చేగుంట పోలీస్ స్టేషన్ దగ్గర రైల్వే గేట్ మెదక్ వెళ్లే దారిలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సాంక్షన్ చేయాలని కోరారు రెడ్డిపల్లి బైపాస్ వద్ద చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 174 మంది ప్రాణాలు కోల్పోయారని అందులో ముఖ్యమైన ముఖ్యంగా రెడ్డి పల్లి గ్రామానికి చెందిన దాదాపు 78 మంది చనిపోయారని చనిపోయారని ఈ రెండు పనులు సాంక్షన్ చేస్తే తప్పకుండా గెలిపిస్తామని వారు వాగ్దానం చేశారని, 2016లో 2018లో బిజెపి పార్టీ భారత ప్రభుత్వం 50% నిధులు శాంక్షన్ చేసిన మిగతా సగం నిధులు అప్పటి ప్రభుత్వం ఇవ్వలేకపోయినందున ఆ పనులు ఆగిపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వానికి కూడా 50 50 ప్రభుత్వం 50% రాష్ట్రప్రభుత్వం 50% ఈ పనులు పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరగా తెలంగాణ ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క కోరగా మా దగ్గర నిధులు లేవని మొత్తం రైల్వే బ్రిడ్జి కావలసిన ఆర్థిక వనరు వనరులు మీరే చెల్లించి పనులు పూర్తి చేయించాలని ఆయన అన్నారని ఎంపీ తెలిపారు రెడ్డిపల్లి బైపాస్ దగ్గర బ్రిడ్జి 18 నెలలో శాంక్షన్ చేసి పూర్తి చేయించానని, అలాగే చేగుంట రైల్వే ఓవర్ బ్రిడ్జి కి 45కోట్లు భారత ప్రభుత్వం శాంక్షన్ అయినందున అతి త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తిచేసి ఇక్కడి ప్రజలకు ఇచ్చిన హామీని 18 నెలలలోనే పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన హామీని అతి తొందరగా నెరవేరుస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు దొంతి రెడ్డి ఎల్లారెడ్డి మాజీ అధ్యక్షుడు చింతల భూపాల్ రాష్ట్ర ఓబిసి బిజెపి కార్యవర్గ సభ్యుడు కరణం గణేష్ రవికుమార్ అధ్యక్షుడు సిర్ణ చంద్రశేఖర్ చేగుంట మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్ ప్రధాన కార్యదర్శులు కుమ్మరి నర్సింలు సీనియర్ నాయకులు రఘువీరారం నాగభూషణం సంతోష్ రెడ్డి మల్లేష్ రమేష్ సాయిప్రసాద్ సాయిబాబా రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి....



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- హాట్ స్పాట్ లలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు
- ప్రతి రోజూ పిల్లలకు పాఠశాల ప్రేయర్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన
- సీజనల్ వ్యాధుల నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -23:**సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నాడు, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సీజనల్ వ్యాధుల నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధికంగా గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో వచ్చే అవకాశం ఉందని, వీటి నియంత్రణకు ప్రణాళిక ప్రకారం పని చేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు అధికంగా అవగాహన లేకుండా ఉండడం వలన, సరైన పారిశుధ్యం లేని ప్రాంతాలలో అధికంగా వస్తుంటాయని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధులను పూర్తి స్థాయిలో నియంత్రించగలమని అన్నారు. చికిత్స కంటే, నివారణ ఎంతో మేలని కలెక్టర్ అన్నారు.

ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించక పోవడం వల్ల డయేరియా అధికంగా వస్తుందని, ఇది పిల్లలకు తొందరగా అటాక్ అవుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి., సబ్ సెంటర్ ల వద్ద అవసరానికి మించి 10 శాతం బఫర్ స్టాక్ తో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజూ ఉదయం ప్రేయర్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో దీనిపై చర్చ పెట్టాలని అన్నారు.

గత సంవత్సరం అధికంగా కేసులు నమోదైన ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా ఎంపిక చేసి అక్కడ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల వద్ద ఎటువంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరగకుండా స్పెషల్ శానిటేషన్ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు స్టాక్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని, తక్కువ ఉంటే వెంటనే దృష్టికి తీసుకొని రావాలని అన్నారు.

డెంగ్యూ వైరస్ సాంపిల్స్ టెస్టింగ్ విస్తృతంగా చేయాలని అన్నారు. లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఆసుపత్రులలో టెస్టింగ్ చేయాలని, ప్రతి ఏరియా ఆసుపత్రి, పి.హెచ్.సి వద్ద అవసరమైన కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.

జిల్లాలోని మున్సిపాలిటీలు, కార్పోరేషన్ లో ప్రత్యేక పారిశుధ్య చర్యలను ప్రతి వారం వర్షా కాలం సీజన్ ముగిసే వరకు చేయాలని అన్నారు. ప్రతి శుక్రవారం ఇంటింటికి వెళ్లి నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పారిశుధ్య జాగ్రత్తలు పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పాత కూలర్లు, కొబ్బరి బోండాలు, పగిలిన కుండలు, ఉపయోగం లో లేని పాత్రలు, టైర్ లలో నీరు నిల్వ ఉండకుండా చూసు కోవాలని, సీజనల్ వ్యాధులను గత ఏడాది నుంచి ఇప్పటికి ఎంత తగ్గించామనే అంశం పై మన పని తీరు ఆధారపడి ఉంటుందని అన్నారు.

సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ హాస్టల్స్, కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలల్లో మూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని అన్నారు. 7, 8 వ తరగతి పిల్లలతో సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ కమీటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు.

ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో 406 కోట్ల 36 లక్షల రైతు భరోసా నిధులు జమ..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -23:**రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు 406 కోట్ల 36 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 15 ఎకరాల వరకు వున్న 3 లక్షల 31 వేల 397 మంది రైతులకు 406 కోట్ల 36 లక్షల 62 వేల 570 రూపాయలను రైతు భరోసా వానాకాలం - 2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విపత్తు నిర్వహణ కోసం స్థానికంగా అందుబాటులో ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు ....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం, జూన్ -23:**రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని జిల్లాలో వరద విపత్తుల నిర్వహణ కోసం ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను ముందస్తుగా స్థానికంగా అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఖమ్మం జిల్లాలో గత ఏడాది వచ్చిన భారీ వరదల దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లా కేంద్రంలో 24 సభ్యులతో కూడిన ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందం, 24 సభ్యులతో కూడిన ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలను సమాయత్తం చేశామని, వీరికి అవసరమైన అన్ని రకాల సామాగ్రి అందుబాటులో పెట్టుకున్నామని, రానున్న రోజులలో ఎటువంటి పరిస్థితులు వచ్చిన, ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**జూన్ 23 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల పరిధిలోని చిట్టోజు పల్లి పరిసర అడవి ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న 7 మందిని పట్టుకున్నట్లు ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు. .వారి వద్ద నుండి రూ.44,210/-,రూపాయలు, 7 సెల్ ఫోన్లు, స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. పేకాట ఆడు తున్నారని సమాచారం మేరకు తమ సిబ్బందితో వెళ్లి దాడి చేయగా 7మంది పేకాట ఆడుతూ పట్టుబడినట్లు తెలిపారు.


# సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- హాట్ స్పాట్ లలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు
- ప్రతి రోజూ పిల్లలకు పాఠశాల ప్రేయర్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన
- సీజనల్ వ్యాధుల నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -23:**సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నాడు, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సీజనల్ వ్యాధుల నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధికంగా గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో వచ్చే అవకాశం ఉందని, వీటి నియంత్రణకు ప్రణాళిక ప్రకారం పని చేయాలని తెలిపారు.

సీజనల్ వ్యాధులు అధికంగా అవగాహన లేకుండా ఉండడం వలన, సరైన పారిశుధ్యం లేని ప్రాంతాలలో అధికంగా వస్తుంటాయని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధులను పూర్తి స్థాయిలో నియంత్రించగలమని అన్నారు. చికిత్స కంటే, నివారణ ఎంతో మేలని కలెక్టర్ అన్నారు.

ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించక పోవడం వల్ల డయేరియా అధికంగా వస్తుందని, ఇది పిల్లలకు తొందరగా అటాక్ అవుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి., సబ్ సెంటర్ ల వద్ద అవసరానికి మించి 10 శాతం బఫర్ స్టాక్ తో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజూ ఉదయం ప్రేయర్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో దీనిపై చర్చ పెట్టాలని అన్నారు. గత సంవత్సరం అధికంగా కేసులు నమోదైన ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా ఎంపిక చేసి అక్కడ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల వద్ద ఎటువంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరగకుండా స్పెషల్ శానిటేషన్ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు స్టాక్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని, తక్కువ ఉంటే వెంటనే దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. డెంగ్యూ వైరస్ సాంపిల్స్ టెస్టింగ్ విస్తృతంగా చేయాలని అన్నారు. లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఆసుపత్రులలో టెస్టింగ్ చేయాలని, ప్రతి ఏరియా ఆసుపత్రి, పి.హెచ్.సి వద్ద అవసరమైన కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, కార్పోరేషన్ లో ప్రత్యేక పారిశుధ్య చర్యలను ప్రతి వారం వర్షా కాలం సీజన్ ముగిసే వరకు చేయాలని అన్నారు. ప్రతి శుక్రవారం ఇంటింటికి వెళ్లి నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పారిశుధ్య జాగ్రత్తలు పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పాత కూలర్లు, కొబ్బరి బోండాలు, పగిలిన కుండలు, ఉపయోగం లో లేని పాత్రలు, టైర్ లలో నీరు నిల్వ ఉండకుండా చూసు కోవాలని, సీజనల్ వ్యాధులను గత ఏడాది నుంచి ఇప్పటికి ఎంత తగ్గించామనే అంశం పై మన పని తీరు ఆధారపడి ఉంటుందని అన్నారు.సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ హాస్టల్స్, కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలల్లో మూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని అన్నారు. 7, 8 వ తరగతి పిల్లలతో సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ కమీటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## అదనపు కలెక్టర్ డా. శ్రీజ చేతుల మీదుగా ఎన్.ఎస్.పి.సి.- 2025 పోస్టర్ ఆవిష్కరణ

జూలై 1 నుంచి విద్యార్థుల కోసం పర్యావరణ క్విజ్ పోటీకి నమోదు ప్రారంభం




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్- 23:** ఖమ్మం జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ ( NSPC ) 2025 పోస్టర్‌ను అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ కలెక్టరేట్ లో సోమవారం ఆవిష్కరించారు. నేషనల్ గ్రీన్ కోర్ ఈ పోస్టర్ రూపొందించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల పర్యవసానాల నుండి రక్షణకు విద్యార్థులలో పర్యావరణ నైపుణ్యాలు, జీవనశైలిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, మొక్కలు నాటటం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేసే అలవాట్లను విద్యార్థులలో అలవరచాలని అన్నారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు ఈ పోటీలో పాల్గొన వలసిందిగా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.

HARIT - The Way of Life μμ అనే థీమ్‌పై దేశవ్యాప్తంగా ఎన్.ఎస్.పి.సి. పోటీని పర్యావరణ సంరక్షణ గతివిధి ( PSG ) నిర్వహిస్తోందని, ఈ పోటీకి జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ పోటీకి కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహాయ సహకారం ఉందన్నారు. ఫలితాలు ఆగస్టు 30న ప్రకటించబడతాయన్నారు.

1వ తరగతి నుండి పరిశోధన విద్యార్థుల వరకు ఐదు విభాగాలలో పోటీ నిర్వహించబడుతుంది. EcoMitram App ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలని, హిందీ, ఇంగ్లీష్, మరిన్ని భాషలలో క్విజ్ లభ్యమవుతుందని, రిజిస్ట్రేషన్ ఫీజు లేదని అదనపు కలెక్టర్ అన్నారు. మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న సెల్ఫీ అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.

గత సంవత్సరాలలో లక్షలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఎన్.ఎస్.పి.సి. పోటీలో ఈ ఏడాది మరింత విస్తృతమైన విద్యార్థుల బాగస్వామ్యం ఆశిస్తున్నామన్నారు. అన్ని విద్యా సంస్థల ప్రధానులూ, ఉపాధ్యాయులూ విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. పోటీ ఐదు విభాగాల్లో నిర్వహించబడుతుందని, 1వ తరగతి నుండి 5వ తరగతి, 6వ తరగతి నుండి 8వ తరగతి, 9వ తరగతి నుండి 12వ తరగతి, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు ఇంతే కాక ఇతరులు / సామాన్య పౌరులు కూడా పాల్గొనవచ్చని అన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ఈ-సర్టిఫికెట్ లభిస్తుందని, విద్యా సంస్థలకూ ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందని,

వివరాలకు:https://ecomitram.app/nspc సంప్రదించాలని అదనపు కలెక్టర్ అన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి దుస్సా జగదీశ్వర్, సిఎంఓ రాజశేఖర్, అకడమిక్ అధికారి రామకృష్ణ, జిసిడబ్ల్యుఓ తులసి, వివిధ మండలాల ఎంఇఓ లు పాల్గొన్నారు.

## పోడు గిరిజనుల రైతులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి...

తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకుడు కిషన్ నాయక్ .



**సికె న్యూస్ ప్రతినిధి** బూర్గంపాడు మండలం ఇరువెండి గ్రామపంచాయతీ కోస కోయ గుంపు ఆదివాసులు సుమారు 40 సంవత్సరాల నుండి పోడు సాగు చేసుకుంటున్న ఆదివాసి గిరిజనులపై ఫారెస్ట్ అధికారులు దాడిని తీవ్రంగా ఖండించారు, అమాయకుల ఆదివాసులను భయభ్రాంతులను చేసి వారి దగ్గర నుంచి నాయనా బాయన తీసుకొని, మరోసారి రోజే ఆదివాసీ మహిళలను చూడకుండా మహిళల పై దాడి చేసి ఆదివాసులు గాయపరిచిన ఫారెస్ట్ అధికారులను తక్షమే సస్పెండ్ చేసి విచనా చేయాలని డిమాండ్ చేశారు మరి ఇక్కడ డిఆర్ఓ గతంలో అవినీతిలో కొరకు పోయి ఏసీబీకి చిక్కిన సస్పెండ్ అవడం జరిగింది మరి అదే అధికారి సస్పెండ్ అయిన చోటే మళ్లీ పోస్టింగ్ తెచ్చుకొని అమాయకుల గిరిజన ఆదివాసులపై దాడులు చేస్తూ అమాయక ఆదివాసులపై కేసులు బనాయించే ప్రయత్నం చేస్తా ఉన్నాడు తక్షణమే ఫారెస్ట్ అధికారులు విచారణ చేయబట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సేవలల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ బాణావత్ హుస్సేన్ నాయక్ తదితర గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులైన ఆంబోజు శ్రీనివాస్ కు 45000 రూపాయలు, కన్నబోయిన రాజుకు 60000 రూపాయల చెక్కును తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు నరేందర్ గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ వస్తుపుల ఎల్లయ్య, ఆంబోజు నర్సింహా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటాలి...

- కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలో ఎండగట్టాలి...
- భద్రాచలం అభివృద్ధి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలి...
- పోలవరం ముంపు పై రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపి కేంద్రంతో,ఏపీ ప్రభుత్వంతో మాట్లాడాలి...
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు...
- క్షేత్రస్థాయిలో ప్రజాపోరాటాలు నిర్వహించాలి..
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్..
- ప్రారంభమైన సిపిఎం పట్టణస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 23,** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భద్రాచలం పట్టణం లో సిపిఎం సత్తా చాటాలని పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. రెండు రోజులపాటు జరిగే సిపిఎం భద్రాచలం పట్టణ రాజకీయ శిక్షణ తరగతులు కామ్రేడ్ చందర్రావు భవన్ నందు ప్రారంభమయ్యాయి. ముందుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి శిక్షణా తరగతులను ప్రారంభించారు. పార్టీ నిర్మాణం,పని పద్ధతులు అంశాన్ని కామ్రేడ్ మచ్చా వెంకటేశ్వర్లు బోధించగా పార్టీ కార్యక్రమం అఖిలభారత మహాసభల తీర్మానంను పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ బోధించడం జరిగింది. మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందుతుందని విమర్శించారు.. భద్రాచలం అభివృద్ధి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని వీడాలని, పోలవరం సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి కేంద్రంతో, ఏ.పీ ప్రభుత్వంతో మాట్లాడాలని అన్నారు.పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే. రమేష్ మాట్లాడుతూ రోజురోజుకి ప్రజా సమస్యలు పెరిగిపోతున్నాయని ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహించడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు కారణంగా ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని, నిరుద్యోగం, పేదరికం, అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయని అన్నారు. అసమానతలు లేని సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు. రెండు రోజులపాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్ గా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు డి సీతాలక్ష్మి పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,నకిరికంటి నాగరాజు, ఎస్ భూపేంద్ర, జీవనజ్యోతి, కుంజా శ్రీనివాస్ సిహెచ్ మాధవరావు, కొలగాని రమేష్, ఎస్ అజయ్ కుమార్, కనక శ్రీ,, చాట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు...

## కార్మిక హక్కుల పరిరక్షణ కొరకు జూలై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి.....!



సిఐటియు జిల్లా నాయకులు ఎం బి నర్సారెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 23,** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మికుల హక్కులను పరిరక్షణ కొరకు జరగనున్న సార్వత్రిక సమ్మెను ప్రతీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి కోరారు. సోమవారం జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గ్రామదీపికలు వెలుగు ఆఫీసులో స్థానిక ఏపిఎం జగదీష్ కి సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా గ్రామ దీపికల ను ఉద్దేశించి సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు ,ఎంబీ నర్సారెడ్డి, మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ 11 సంవత్సరాల కాలంలో కార్మికులపై నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తూ వారికున్న మౌలిక హక్కులను కూడా కాలరాస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలను, అవలంబిస్తున్నదని అన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, కార్మిక కోడ్లు తీసుకొస్తున్నారని విమర్శించారు. గతంలో బానిస సమాజంలో, బానిసలును ఏ విధంగా హింసించే వాళ్ళు ఆ విధంగా మోడీ ప్రభుత్వం హింసిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పని గంటలు పెంచుతూ, కార్మికుల చట్టాలన్నీ రద్దుచేసి, నాలుగు కోడ్లుగా తీసుకొస్తూ, వారికి ఏ విధమైన కార్మిక హక్కులు లేకుండా చేస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వాన్ని కి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఐక్య సంఘటనగా ఏర్పడి, జూలై 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు, పిలుపునివ్వడం జరిగినదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కార్మికులు తమ హక్కులు రక్షించుకొనుటకై తొమ్మిదో తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమ్మెలో అన్ని వర్గాల రంగాల సంఘాల కార్మికులు భాగస్వామ్యులు కావాలని లేనియెడల ఈ బీజేపీ మోడీ ప్రభుత్వం మరిన్ని కఠిన చట్టాలు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నదని హెచ్చరించారు. అసంఘటిత కార్మికులందరూ దేశవ్యాప్త సమ్మెను ,జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు వైవి రామారావు , రాంబాబు,మరియు గ్రామ దీపికల సంఘం జిల్లా నాయకులు ,చంద్ర లీల, మరియు స్థానిక గ్రామ దీపికల సంఘం నాయకులు, సీతారత్నం, రమాదేవి ,కామేశ్వరి, శ్యామల, సల్మా, మరియు అనేకమంది గ్రామదీపికలు పాల్గొన్నారు

## స్పందన స్వచ్ఛంద సంస్థ ద్వారా మంచినీటి సదుపాయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / ములకలపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 23,** తిమ్మంపేట గ్రామం ఆనందపురం కాలనీ లో సుమారు 60 కుటుంబాలు సరియైన మంచినీటి సదుపాయం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఆర్ ఈ వి యం. డానియల్ ద్వారా స్పందన స్వచ్ఛంద సంస్థ వారి దృష్టికి తీసుకొని వెళ్ళగా స్పందన స్వచ్ఛంద సంస్థ వారు స్పందించి వెంటనే ఆ కాలనీకి కావలసిన మంచినీటి సమస్యను తీర్చడాని కి సుమారు నాలుగు లక్షల రూపాయల వ్యయం తో వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసినారు.సమస్త ప్రతినిధి అయినా ప్రేమ దేవ సహాయం చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి నీటి సదుపాయ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించినారు. అనంతరం సామెల్ సుధీర్ ఆధ్వర్యంలో వచ్చిన గ్రామ ప్రజలకు పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పాల్గొన్న కాలనీలోని అన్ని కుటుంబాలకు స్నానం సబ్బులు, బట్టలు సబ్బులు ,శానిటేషన్ బాటిల్స్ అందించినారు. ఈ సందర్భంగా ఆనందపుర గ్రామస్తులు హర్షాన్ని వ్యక్తం చేసి స్పందన స్వచ్ఛంద సమస్త కి ఎప్పుడు రుణపడి ఉంటామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మేరీ, మహేశ్, భాస్కర్ సమస్త ప్రతినిధులు వెంకటేశ్వర రావు, దుర్గ ప్రసాద్ గ్రామ పెద్దలు రవ్వ నరేష్, మడకం రమేష్, సున్నం రాజు, ఆది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులను సకాలంలో అందించాలి..

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి..




**ఎల్బీనగర్, జూన్ 23, సికె న్యూస్ ప్రతినిధి** జిల్లాలోని రైతులకు ఎక్కడా ఎరువుల కొరత లేకుండా వ్యవసాయ అధికారులు డీలర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు కావలసిన ఎరువులను సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల సరఫరా పై జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, వ్యవసాయ అధికారులు, ఎరువుల డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారులు ఆయా మండలాల్లో పండే పంటలు, వాటి విస్తీర్ణానికి ఏ మేరకు ఎరువుల అవసరం అవుతాయని ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుని కావాల్సిన ఎరువులను ఆయా కంపెనీల డీలర్లతో మాట్లాడి గోదాములలో నిల్వ ఉంచాలని అన్నారు. ఎక్కడైనా ఎరువులతో ఇబ్బంది పడుతున్నట్లు వార్తలు వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, వ్యవసాయ అధికారులు బాధ్యతతో పని చేయాలని తెలిపారు. మార్కెట్లో మంచి రాబడి వచ్చే ఎరువులపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సహకార శాఖ వ్యవసాయ శాఖ అధికారులు తమ సొసైటీల ద్వారా సమన్వయంతో ఎరువుల సరఫరాలో ఎలాంటి సమస్యలు లేకుండా చేసుకోవాలని సూచించారు. మండలాల వారిగా అధికారులతో ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డీలర్లు సరైన సమయంలో ఎరువులను తెప్పించాలని గోదాములు సరిపడా లేకుంటే అద్దెకైన కొంతకాలం తీసుకొని నిలువ చేయాలని అన్నారు. విత్తనాల విషయంలో మంచి నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని మండల స్థాయి అధికారులు గుర్తించాలని తెలిపారు. రైతు భరోసా పడిన రైతులను మంగళవారం రైతు వేదిక వద్దకు తీసుకురావాలని తెలుపుతూ, మంగళవారం నాడు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఉన్నందున రైతు వేదికలకు రైతు భరోసా పడిన రైతులను తీసుకొని రావాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నర్సింహా రావు, డిసిఎస్ఓ, మండలాల వ్యవసాయ అధికారులు, డీలర్లు వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# యుద్ధం ఆగుతుందా?

ఇరాన్ – ఇజ్రాయిల్ మధ్య వార్ కొనసాగుతుంది. పదిరోజుల యుద్ధం విషాదాన్ని మిగిల్చింది. వందల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో గాయపడ్డారు. ఇక భారీగా రెండు దేశాల ఆస్తినష్టం జరిగింది. అయినా ఇరాన్ వెనకడుగు వేయడం లేదు. ఇజ్రాయిల్ తగ్గడం లేదు. దీనికి తోడు యుద్ధంలో ఇప్పుడు అమెరికా ప్రవేశించడంతో యుద్ధానికి ఫుల్ స్టాప్ పడుతుందా? లేక మరింత తీవ్రమవుతుందా? అన్నది తేలకుండా ఉంది. జెనీవాలో యుద్ధ విరమణకు సంబంధించిన చర్చలు ప్రారంభమయినా దాడులు మాత్రం వేటికవే కొనసాగిస్తూ ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నాయి. తాజాగా ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధంలోకి అమెరికా తన యుద్ధ విమానాలను పంపింది.


**ట్రంప్ ప్రకటనతో...**

ఇరాన్ లోని అణుస్థావరాలపై దాడులు చేశామని, వాటిని ధ్వంసం చేసిన అనంతరం తిరిగి సేఫ్ గా తమ దేశానికి విమానాలు వచ్చాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎక్స్ లో ప్రకటించారు. ప్రపంచంలో ఏ దేశంలో ఉన్న మిలటరీకి ఇలాంటిది సాధ్యపడదని తనకు తాను ప్రశంసించుకున్నారు. అమెరికా సైనికులకు అభినందనలు తెలిపారు. ఇరాన్ దిగి రావాల్సిందేనని, అణ్వాయుధాల పరీక్షలకు, ప్రయోగానికి తాము వ్యతిరేకమని అందుకే ఇజ్రాయిల్ కు అండగా నిలిచామని అమెరికా చెబుతుంది. ఇరు దేశాలు యుద్ధానికి స్వస్తి చెప్పి పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పాలని ట్రంప్ కోరినప్పటికీ అమెరికా కూడా తోడవ్వడంతో ఇరాన్ ఎలాంటి ప్రతి చర్యలకు దిగుతుందన్నది చూడాల్సి ఉంది.

**అత్యంత శక్తిమంతమైన...**

అమెరికా యుద్ధ విమానాలు ఇరాన్ లోని మూడు అణు కేంద్రాలపై దాడులు నిర్వహించి వాటిని ధ్వంసం చేశాయని అంతర్జాతీయ మీడియా వెల్లడించింది.ట్రంప్ ఇరాన్ కు పది రోజులు సమయం ఇచ్చి రెండు రోజుల్లోనే యుద్ధానికి దిగాడని మీడియా తెలిపింది. ట్రంప్ తొలి నుంచి ఇజ్రాయిల్ అనుకూల వైఖరిని వ్యవహరిస్తుండటంతో అయితే అమెరికాయే దాడులకు దిగడంతో ఆ సస్పెన్స్ కు తెరపడింది. అమెరికా ఇరాన్ అణు స్థావరాలపై %దీ% –2 బాంబర్లను ప్రయోగించినట్లు తెలిసింది. ఇవి అత్యంత శక్తిమంతవి కావడంతో బంకర్లు, సొరంగాల్లోకి కూడా చొచ్చుకెళతాయి. ఇప్పటి వరకూ ఇజ్రాయిల్ దాడుల్లో 430 మంది ఇరాన్ ప్రజలు మరణించారు. యుద్ధం కొనసాగుతుందా? ఆగుతుందా? అన్నది సస్పెన్స్ గానే ఉంది.

# పిల్లల్లో కిడ్నీ రాళ్లు.. కారణాలేంటి? ఎందుకొస్తాయి? వస్తే ఏం చేయాలి?



పెద్దల్లోనే ఎక్కువనుకునే కిడ్నీ రాళ్ల సమస్య ఇటీవల పిల్లల్లోనూ పెరిగిపోతోంది. పుట్టుకతో వచ్చే లోపాలు, జన్యుపరమైన అంశాలకు తోడు మారిపోతున్న జీవనశైలి, ఆహార అలవాట్లు,, అపరిశుభ్రత, విటమిన్ల లోపం వంటివెన్నో దీనికి ఆజ్యం పోస్తున్నాయి. పెద్దవారికైనా, పిల్లలకైనా కిడ్నీ రాళ్ల బాధ ఒకటే గానీ చిన్నారుల్లో దీన్ని గుర్తించటం కాస్త కష్టం. నొప్పి ఎక్కడ్నుంచి వస్తోందో, ఎటు నుంచి ఎటు వెళ్తోందో పిల్లలు సరిగా చెప్పలేరు. ఈ నేపథ్యంలో పిల్లల్లో కిడ్నీ రాళ్లు , వాటితో కలిగే నష్టాలు, నివారణ మార్గాల గురించి తెలుసుకొని ఉండటం ఎంతైనా అవసరం.

**ఎక్కడివీ రాళ్లు?**

కిడ్నీలో రాళ్లు ఎక్కడో బయటి నుంచి వచ్చి చేరేవి కావు. లోపల తయారయ్యేవే. నీటిలో బాగా ఉప్పు వేసి మరిగించారనుకోండి. కొంతసేపటికి నీరంతా ఇగిరిపోయి.. గిన్నెలో ఉప్పు రాళ్లు ఏర్పడతాయి కదా. కిడ్నీ రాళ్లూ ఇలాగే తయారవుతాయని అనుకోవచ్చు. వీటికి మూలం– మూత్రంలో క్యాల్షియం, ఆక్సలేట్, యూరిక్ ఆమ్లం వంటి లవణాలు, ఖనిజాలు, రసాయనాల స్థాయులు పెరగటం. దీంతో మూత్రం చిక్కబడుతుంది. క్రమంగా దానిలోని లవణాలు, రసాయనాలన్నీ చిన్న చిన్న స్ఫటికాలుగా గూడుకట్టుకోవటం ఆరంభిస్తాయి. ఇవి మొదట్లో కిడ్నీలో మూత్రం నిల్వ ఉండే వ్యవస్థలో పోగుపడి.. లోపలి పైపొర మీద అంటుకుంటాయి. దాని మీద మరొక స్ఫటికం.. దానిపై మరోటి.. ఇలా చేరుకుంటూ వచ్చి, చివరికి రాళ్ల మాదిరిగా గట్టిపడిపోతాయి.

**లక్షణాలు**

నొప్పి, మంట: మూత్రనాళం ఒంపుల్లో రాళ్లు చిక్కుపడితే తీవ్రమైన నొప్పి తలెత్తుతుంది. నొప్పి నడుం దగ్గర పక్కలవైపు మొదలై.. గజ్జల వరకూ పాకుతుంది. మూత్రం పోస్తున్నప్పుడు మంట పుట్టొచ్చు. చిక్కేంటంటే– నొప్పి పుడుతున్నా పిల్లలు ఎక్కడ్నుంచి వస్తుందో సరిగ్గా చెప్పలేకపోవటం. నొప్పి ఎక్కడ్నుంచి వస్తుందని అడిగితే కడుపు చూపిస్తారు. దీంతో ఒక్కోసారి అపెండిక్స్ వాపుగానూ పొరపడొచ్చు.

మూత్రం సరిగా రాకపోవటం: ముఖ్యంగా మూత్రనాళంలో గానీ మూత్రమార్గంలో గానీ రాయి చిక్కుపడితే మూత్రం పోయటానికి ఇబ్బంది పడతారు. కొన్నిసార్లు మూత్రంలో రక్తం కనపడొచ్చు.

వాంతి, వికారం: సమస్య తీవ్రంగా ఉంటే వాంతి, వికారం వేధిస్తుంటాయి.

తరచూ మూత్రం: పిల్లలు తరచుగా మూత్రం పోస్తుంటారు. కొంతమంది మగపిల్లలు అదేపనిగా అంగాన్ని పట్టుకొని లాగుతుంటారు.

**జ్వరం:** మూత్రం నిల్వ ఉండటం వల్ల ఇన్ఫెక్షన్ తీవ్రమైతే జ్వరం, చలి, బలహీనత ముంచుకురావొచ్చు. మూత్రం చెడువాసన కొట్టొచ్చు.

**దుష్పరిణామాలతో జాగ్రత్త!**

కిడ్నీ రాళ్లు ఇతరత్రా దుష్ప్రభావాలకూ దారితీస్తాయి.

మూత్రనాళంలో అడ్డంకి మూలంగా మూత్రం వెనక్కి వెళ్లిపోయి కిడ్నీ వాపు (హైడ్రోనెఫ్రోసిస్) తలెత్తొచ్చు. చివరికిది కిడ్నీ దెబ్బతినటానికీ దారితీయొచ్చు.

మూత్రాశయంలో మూత్రం ఎక్కువసేపు నిల్వ ఉంటే దీర్ఘకాల ఇన్ఫెక్షన్ (సిస్టైసిస్) రావొచ్చు.

మూత్రనాళం సంకోచించటం వల్ల ఇతర అవయవాలకు దారులు (ఫిస్ట్యులా) ఏర్పడొచ్చు.

మూత్రాశయం ఉబ్బిపోయి తరచూ మూత్రం రావొచ్చు.

**ప్రధానంగా నాలుగు రకాలు**

కిడ్నీ రాళ్లలో ప్రధానంగా నాలుగు రకాలు కనబడుతుంటాయి.

క్యాల్షియం రాళ్లు: మూత్రంలో క్యాల్షియం, ఆక్సలేట్, యూరియా మోతాదులు అధికంగా.. సిట్రేట్ చాలా తక్కువగా ఉండడం వల్ల ఇవి ఏర్పడతాయి.

స్ట్రువైట్ రాళ్లు: వీటికి మూలం దీర్ఘకాల మూత్ర ఇన్ఫెక్షన్లు. ఇన్ఫెక్షన్ కారక బ్యాక్టీరియా మూత్రంలో రసాయనాల స్థాయులను అస్తవ్యస్తం చేయటం వల్ల ఇవి పుట్టుకొస్తాయి.

యూరిక్ ఆమ్లం రాళ్లు: మూత్రంలో ఆమ్ల గుణం పెరిగినప్పుడు యూరిక్ ఆమ్లం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఇది స్ఫటికాలుగా మారి రాళ్లు ఏర్పడతాయి.

**సిస్టిన్ రాళ్లు:** జన్యుపరంగా కొందరికి రక్తంలోని సిస్టిన్ రసాయనం సరిగా బయటకు వెళ్లిపోదు. ఫలితంగా దీని మోతాదులు పెరిగి రాళ్లుగా మారుతుంటాయి.

**కారణాలు ఎన్నెన్నో..**

పుట్టుకతో వచ్చే మూత్రకోశ లోపాల దగ్గర్నుంచి విటమిన్ల లోపం, ఆహార అలవాట్ల వరకూ ఎన్నెన్నో కారణాలు కిడ్నీరాళ్లకు దారితీయొచ్చు.

జన్యుపరంగా: కొందరికి జన్యుపరంగా మూత్రంలో సిస్టిన్ ఎక్కువగా పోవటం రాళ్లకు దారితీయొచ్చు.

మూత్రం ఆపుకోవటం: టీవీ చూస్తూనో, ఆటల్లో మునిగిపోయో కొందరు చాలాసేపు మూత్రం ఆపుకొంటూ ఉంటారు. ఇలా మూత్రం నిల్వ ఉంటే ఇన్ఫెక్షన్లు రావొచ్చు. లవణాలు పెద్దమొత్తంలో పేరుకుపోవచ్చు. ఇవి రెండూ రాళ్లకు దారితీసేవే.

నీటిశాతం తగ్గటం: పిల్లలు ఏదో వ్యాపకంలో మునిగిపోయి నీళ్లు తాగటం మరచిపోతుంటారు. కొందరికి చిన్నపేగుల్లో ఇన్ఫెక్షన్ల మూలంగానూ ద్రవాలు సరిగా గ్రహించక ఒంట్లో నీటిశాతం తగ్గొచ్చు. దీంతో మూత్రం గాఢంగా, చిక్కగా తయారై.. రాళ్లు ఏర్పడే ప్రమాదముంది.

ఉప్పు ఎక్కువగా తినటం: ప్రస్తుతం జంక్‌ఫుడ్ తినటం ఎక్కువైంది. పేద కుటుంబాల్లో పచ్చళ్ల వంటివి తినటమూ ఎక్కువే. వీటిల్లో ఉప్పు (సోడియం) పెద్దమొత్తంలో ఉంటుంది. సోడియంతో మూత్రంలో క్యాల్షియం మోతాదులు పెరిగిపోయి రాళ్లకు దారితీయొచ్చు.

యూరిక్ ఆమ్లం పెరగటం: జంతువుల ప్రోటీన్ మూలంగా యూరిక్ ఆమ్లం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. మూత్రంలో దీని మోతాదులు పెరిగిపోయి రాళ్లు ఏర్పడొచ్చు. మూత్రంలో ఎక్కువ ఆమ్ల స్వభావం ఉన్నా ఇవి ఏర్పడొచ్చు.

మూత్రనాళం ఇరుకు: కొందరికి పుట్టుకతో మూత్రనాళంలో కొన్నిచోట్ల సన్నగా, ఇరుకుగా ఉంటుంది. కొందరికి కిడ్నీ, మూత్ర నాళం కలుసుకునే చోట అడ్డంకి ఉండొచ్చు. దీంతో మూత్రం కిందికి సరిగా వెళ్లక, ఎక్కువసేపు నిల్వ ఉండటం వల్ల ఇన్ఫెక్షన్లు.. ఫలితంగా రాళ్లు ఏర్పడొచ్చు.

**ఊబకాయం:** ఇది ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. దీంతో మూత్రంలో క్యాల్షియం మోతాదులూ ఎక్కువవుతాయి. ఇది రాళ్ల ముప్పు పెరిగేలా చేస్తుంది.

కొన్ని మందులు: అసిటిజోలమైడ్, యాంటాసిడ్లు, గ్లూకోకార్టికాయిడ్ల వంటి మందులూ రాళ్లకు దారితీయొచ్చు. మూర్ఛతో బాధపడేవారు ఎక్కువగా మందులు తీసుకోవటమూ కారణం కావొచ్చు.

వెన్నుపాము లోపాలు: వెన్నుపాము లోపాలతో పుట్టిన పిల్లల్లో మూత్రాశయం సరిగా పనిచేయకపోవటం మూలంగా మూత్రం ఎక్కువసేపు అక్కడే ఉండిపోయి రాళ్లు ఏర్పడొచ్చు.

నివసించే ప్రదేశం: భూగర్భంలో 'కఠిన జలం' ఉన్న ప్రాంతాల్లో నివసించేవారికి కిడ్నీ రాళ్లు వచ్చే అవకాశం ఎక్కువ.

పేదరికం: పేద పిల్లలకు కిడ్నీ రాళ్ల ముప్పు ఎక్కువ. దీనికి ప్రధాన కారణం అపరిశుభ్రత, సరైన పోషకాహారం తీసుకోకపోవటం.

విటమిన్ ఎ లోపం: విటమిన్ ఎ లోపం మూలంగా మూత్రాశయం లోపలి గోడ పొరలు పొరలుగా ఊడుతుంటుంది. వీటిల్లో ఏదైనా పొర ఎక్కడైనా స్థిరపడితే దాని చుట్టూ వ్యర్థాలు పేరుకుపోయి చివరికి రాయిగా మారుతుంది.

**నిర్ధారణజి**

నొప్పి, మూత్రం మంట వంటి లక్షణాలతోనే కిడ్నీ రాళ్లను అనుమానిస్తారు. రాళ్లు ఉన్నట్టు అనిపిస్తే తగు పరీక్షలు చేసి నిర్ధారణ చేయాల్సి ఉంటుంది.

ఎక్స్‌రే: ఇది ప్రధానమైన పరీక్ష. మూత్రకోశం ఎక్స్‌రే తీస్తే రాళ్లు ఎక్కడున్నాయనేది తెలుస్తుంది. 80% వరకు రాళ్లు ఎక్స్‌రేలోనే కనపడతాయి. అవసరమైతే అల్ట్రాసౌండ్, సీటీస్కాన్ పరీక్షలూ చేయాల్సి వస్తుంది. వీటితో రాయి ఉందా లేదా? ఉంటే ఎక్కడుంది? మూత్రపిండాలు ఎలా పనిచేస్తున్నాయి? ఎక్కడైనా ఉబ్బాయా? అనేవి బయటపడతాయి.

మూత్రపరీక్ష: రసాయనాలు, లవణాల మోతాదులు.. ఇన్ఫెక్షన్ కారక బ్యాక్టీరియా ఇందులో తెలుస్తాయి.

మూత్ర పరిమాణం: పిల్లల విషయంలో 24 గంటల వ్యవధిలో మూత్రం ఎంత వస్తోందనేది చూడటం చాలా ముఖ్యం. థైరాయిడ్ పరీక్ష: అవసరమైతే పారాథైరాయిడ్ గ్రంథి పనితీరు పరీక్ష చేస్తారు.

**చికిత్స– రాయిని బట్టి..**

చిన్న చిన్న రాళ్లు వాటంతటవే బయటకొచ్చేస్తాయి. కొన్నిసార్లు ఇవి మూత్రనాళంలో, మూత్రమార్గంలో చిక్కుకొని పోవచ్చు. కొన్ని రాళ్లు.. ముఖ్యంగా ఆక్సలేట్ రకం రాళ్లు కిడ్నీ లోపలి పొర కణజాలానికి కరచుకొని అలాగే ఉండిపోతుంటాయి. పెద్దగానూ అవుతుంటాయి. అందువల్ల రాయి పరిమాణం, అది ఎక్కడుంది? ఇతరత్రా ఇబ్బందులేంటి? అనేవి దృష్టిలో పెట్టుకొని చికిత్స చేయాల్సి ఉంటుంది.

**చిన్నరాళ్లకు..**

సాధారణంగా 3–5 మి.మీ. సైజు రాళ్ల విషయంలో పెద్దగా కంగారు పడాల్సిన పనిలేదు. పిల్లలు నీళ్లు ఎక్కువగా తాగేలా చూసుకుంటే క్రమంగా బయటకు వచ్చేస్తాయి. అదే రాయి కాస్త పెద్దగా (5–8 మి.మీ.) ఉందనుకోండి. మూత్రపిండాలు సరిగా పనిచేస్తూ.. పెద్దగా వాపు, నొప్పి లేవనుకోండి. ఇలాంటి పరిస్థితుల్లో నొప్పి మాత్రలు, నార్కొటిక్స్‌తో మంచి ఉపశమనం లభిస్తుంది. వాంతి, వికారం తగ్గటానికి తగు మందులు వాడుకోవాల్సి ఉంటుంది.

**పెద్దరాళ్లకు..**

రాళ్లు 8 మి.మీ. కన్నా పెద్దగా ఉండి.. మూత్రపిండాల పనితీరు దెబ్బతింటూ.. తీవ్రమైన నొప్పి (రీనల్ కోలిక్), జ్వరం వేధిస్తున్నట్టయితే వెంటనే రాళ్లను బయటకు తీయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆపరేషన్ అవసరం లేకుండానే రాళ్లను తొలగించే పద్ధతులు అందుబాటులో ఉన్నాయి.

ఎక్స్‌ట్రాకార్పొరల్ షాక్ వేవ్ లిథోట్రిప్సీ: ఇందులో బయటి నుంచి శబ్ద లేదా షాక్ తరంగాల సాయంతో రాళ్లను పగలగొడతారు. దీంతో అవి ముక్కలు ముక్కలై మూత్రం ద్వారా పడిపోతాయి. ముక్కలు లోపల చిక్కుకోకుండా మూత్రనాళంలో స్టెంట్ అమర్చుతారు. దీంతో అవి తేలికగా బయటకు వచ్చేస్తాయి. ఈ చికిత్సకు సుమారు 45 నిమిషాలు పడుతుంది.

యురెతెరోస్కోపిక్ పద్ధతి: మూత్రనాళంలో రాయి చిక్కుకున్నవారికిది ఉపయోగపడుతుంది. ఇందులో మూత్రమార్గం ద్వారా యురెతోరోస్కోపీని లోపలికి పంపించి రాయిని తీయొచ్చు లేదా పగలగొట్టొచ్చు.

ఆపరేషన్: 2 సెం.మీ. కన్నా ఎక్కువుండే రాళ్లకు కీహోల్ విధానంలో చిన్న రంధ్రం చేసి లోపలికి వెళ్లి రాయిని ముక్కలు చేయాల్సి ఉంటుంది. కిడ్నీలో మూత్రనాళం కలిసే చోట ఏర్పడే రాళ్లు (స్టాగ్‌హార్న్) కదలకుండా అక్కడే అతుక్కుపోతాయి. ఇలాంటివాటిని చిన్న కోతతో నెఫ్రోలిథాటమీ పద్ధతిలో ఆపరేషన్ చేసి తీస్తారు.

**నివారణ ఉత్తమం**

నీళ్లు, ద్రవాలు ఎక్కువగా తీసుకునేలా చూడాలి.

కూల్‌డ్రింకుల వంటి వాటికి దూరంగా ఉంచటం మంచిది.

ఉప్పు, కొవ్వులు మితంగా తినేలా చూసుకోవాలి.

రోజూ తప్పకుండా ఆరుబయట ఆటలు ఆడేలా ప్రోత్సహించాలి.

రాళ్లు ఏర్పడే స్వభావం ఉన్న పిల్లలకు టమోటా, క్యాబేజీ, పాలకూర తక్కువగా ఇవ్వాలి.

# వార్ 2 ఫ్లాష్ బ్యాక్‌లో తారక్ ఇచ్చే సర్‌ప్రైజ్



బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్.. టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ రేర్ కాంబినేషన్ లో రూపొందుతున్న %-%వార్ 2%-% సర్వత్రా ఆసక్తిని పెంచుతున్న సంగతి తెలిసిందే. బ్రహ్మాస్త్ర ఫేం అయాన్ ముఖర్జీ ఈ చిత్రానికి దర్శకుడు. యష్ రాజ్ ఫిలింస్ సంస్థ రాజీ అన్నదే లేకుండా అత్యంత భారీ బడ్జెట్ తో ఈ హై అక్టేన్ యాక్షన్ మూవీని నిర్మిస్తోంది. ఇందులో కియరా అద్వాణీ ఒక కథానాయికగా నటిస్తోంది. ఇక ఈ చిత్రంలో ఎన్టీఆర్ వర్సెస్ హృతిక్ డ్యాన్స్ నంబర్ నభూతోనభవిష్యతి అనే విధంగా ఉంటుందని చెబుతున్నారు. ఇంతకుముందు విడుదలైన టీజర్ లో కియరా అద్వాణీ బికినీలో మెరుపులు మెరిపించిన సంగతి తెలిసిందే. ఇక వార్ 2 ఆద్యంతం చెప్పుకునేందుకు చాలా మెరుపులు ఉంటాయని తాజాగా లీకులు అందాయి. ఈ సినిమాలో ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇచ్చే సర్ ప్రైజ్ ఊహించని విధంగా ఉంటుందని తెలిసింది. తారక్ సినిమా అంతటా లైవ్ గా కనిపించే గెటప్ కి, ఫ్లాష్ బ్యాక్ లో గెటప్ కి అసలు పోలికే ఉండదని, తారక్ ని గుర్తించడం కూడా కష్టంగా ఉంటుందని చెబుతున్నారు.

ఇక ఎన్టీఆర్, హృతిక్ ఒకరికొకరు ఎదురు పడినప్పుడు భీకర పోరాటాలతో థియేటర్లు దద్దరిల్లుతాయట. ఎన్టీఆర్ విలన్ గా నటిస్తుండగా, కబీర్ అనే రా ఏజెంట్ గా ఈ చిత్రంలో హృతిక్ నటిస్తున్నాడు. ఇద్దరి మధ్యా హెూరాహెూరీ చుట్టూ అయాన్ ముఖర్జీ కథను అల్లారు. యాక్షన్ ఎపిసోడ్స్ కోసమే మెజారిటీ సమయం కేటాయించామని అతడు చెప్పారు.

భారతదేశంలో ఇద్దరు స్టార్లు తెరపై ఢీకొడుతుంటే అది అభిమానులకు మజా ఇస్తుందని, మునుపెన్నడూ చూడని విధంగా వారిని చూపించానని అయాన్ ముఖర్జీ చెబుతున్నారు.అయితే ఇందులో ధూమ్, రేస్, పఠాన్ తరహా యాక్షన్ ఘట్టాలు కాకుండా సరికొత్త యక్షన్ ఎపిసోడ్స్ ని చూడాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఇక మరో వారంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ తన పాత్రకు డబ్బింగ్ చెప్పుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. హిందీ, తెలుగు, తమిళం సహా పలు భాషల్లో వార్ 2 అత్యంత భారీగా ఆగస్టులో విడుదలకు సిద్ధమవుతోంది.




కొచ్చి ఐలాండ్ లైఫ్‌కి మాళవిక మోహనన్ హృదయపూర్వక నివాళి



హీర్ అచ్రా: చిక్ స్టైల్‌తో అప్రయత్నంగా ప్రకాశిస్తుంది

## పిక్‌టాక్ : బెడ్‌పై అందంగా టైగర్ బ్యూటీ



'సేవ్ ది టైగర్స్' వెబ్ సిరీస్‌లో నటించిన దేవియాని శర్మ ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చేసిన సినిమాలు తక్కువే అయినా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటుంది. ముఖ్యంగా స్టార్ హీరోయిన్స్‌కి ఏమాత్రం తగ్గకుండా అందంగా కనిపించే దేవియాని శర్మ సోషల్ మీడియాలో మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఎంతో మంది ముద్దుగుమ్మలు సోషల్ మీడియా ద్వారా వచ్చిన గుర్తింపుతో సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో నటిస్తూ కెరీర్‌లో దూసుకు పోతున్నారు. కానీ ఈ అమ్మడు మాత్రం సేవ్ ది టైగర్స్‌తో పాటు పలు సినిమాల్లో నటించినప్పటికీ అదృష్టం కలిసి రావడం లేదు. మెయిన్ హీరోయిన్‌గా అవకాశాలు రాకపోయినా క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేసేందుకు దేవియాని శర్మ రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం ఆమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ వస్తుంది. మరోసారి దేవియాని షేర్ చేసిన ఫోటోల కారణంగా నెట్టింట ఆమె గురించి చర్చ జరుగుతోంది. ఇంత అందంగా ఉన్న దేవియాని శర్మ ఇన్నాళ్లు ఎక్కడ పోయింది అంటూ కొందరు కామెంట్ చేస్తే, ఇండస్ట్రీలో ఉన్న ఎంతో మంది హీరోయిన్స్‌తో పోల్చితే దేవియాని శర్మ మరింత అందంగా ఉందని, భవిష్యత్తులో అయినా ఈమెకు ఇండస్ట్రీలో గుర్తింపు దక్కాలని, ఈ అందంకు తగ్గ ఆఫర్లు దక్కాల్సిందే అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు.

సేవ్ ది టైగర్స్ సినిమాలో పద్దతి అయిన శ్రీమతి పాత్రలో నటించిన దేవియాని శర్మ సోషల్ మీడియాలో మాత్రం ఒక అడుగు ముందుకు వేసి ఒకింత వేడి ఎక్కించే విధంగా పిక్స్ షేర్ చేస్తూ ఉంటుంది. వెబ్ సిరీస్‌ల్లో బోల్డ్ పాత్రలకు ఈమె సరిగ్గా సెట్ అవుతుంది అని సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ మేకర్స్ మాత్రం ఈమెకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఇలాంటి ఫోటోలతో మళ్లీ మళ్లీ సోషల్ మీడియా ద్వారా వైరల్ అయితే కచ్చితంగా

రాబోయే ఏడాది కాలంలో ఈమెకు పెద్ద ప్రాజెక్ట్‌ల్లో ఆఫర్ దక్కవచ్చు అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు. దేవియాని శర్మ ప్రస్తుతం సోషల్ మీడియాలో హీట్ పెంచే విధంగా తెగ హడావిడి చేస్తుంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఈమె షేర్ చేసే ఫోటోలు కనీసం చూపు తిప్పనివ్వడం లేదని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఈమె చూపించే అందం సినిమాల్లో లేదా వెబ్ సిరీస్‌లో చూపిస్తే కచ్చితంగా ఓ రేంజ్‌లో స్పందన దక్కే అవకాశాలు ఉన్నాయి. తద్వారా సినిమాకు లేదా వెబ్ సిరీస్‌కి మంచి స్పందన వచ్చే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈమె ఒక సినిమాలో నటించడంతో పాటు, వెబ్ సిరీస్‌కి సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఒక్క సూపర్ హిట్ పడితే కచ్చితంగా టాలీవుడ్‌లో పదేళ్ల పాటు కొనసాగే అంతటి అందం ఈమెది అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ ఈమె నటించేందుకు ప్రయత్నాలు చేస్తే మంచిది అనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.